# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:23, ఆదివారం, 12.11. 2023



VASAVI SAROVAR

*Ultra Spacious Lake View Community*

KUKATPALLY - HITEC CITY


కష్టమర్లకు మరియు
శ్రేయోభిలాషులకు
**దీపావళి పర్వదిన**
శుభాకాంక్షలు..





SALES OFFICE : VASAVI GROUP, 1st Floor, North End, Opp. Park Hyatt, Road No. 2, Banjara Hills, Hyderabad

+91 90191 00099 | www.thevasavigroup.com |

SALES OFFICE OPEN ON SUNDAYS

Approved by GHMC

Member of CREDAI HYDERABAD | NAREDCO TELANGANA

SCAN TO DOWNLOAD BROCHURE

**Disclaimer:** This advertisement does not constitute an offer and / or acceptance and / or contract and / or agreement and / or transaction and/or any intention thereof and / or a disclosure under any statute of any nature whatsoever. The pictorial/other representation herein, the layout, number of buildings / towers / wings / structures, facilities and amenities are merely creative imagination and an Architect's impression and are only indicative. Actual product may vary / differ from what is indicated herein. The photograph contained herein may be stock/standard photography used for the purpose and have been taken at a location other than the project site and are used to indicate a conceptual lifestyle. **All norms, requirements pertaining to the environment, Fire Services, GHMC Rules and Regulations have been adhered to while designing the property.**

www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:23, ఆదివారం, 12.11. 2023






# త్వరలో ఎస్సీ వర్గీకరణ కమిటీ

- సోషల్ జస్టిస్‌పాటించే పార్టీ బీజేపీ
- వర్గీకరణపై గత పాలకులవన్నీ మోసాలే..
- మంద కృష్ణ నా చిన్న తమ్ముడు..
- ఇక నుంచి ఇద్దరం కలిసి పనిచేస్తాం
- తెలంగాణ ప్రజల సామర్థ్యం గొప్పది..
- అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ఒక్కటే..
- మాదిగ, ఉపకులాల విశ్వరూప మహాసభలో.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ఎస్సీ వర్గీకరణకు తాను కట్టుబడి ఉన్నానని, దీనిపై త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేస్తానని ప్రధాని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారు. ఈ అంశంపై న్యాయపరమైన చిక్కులు, చట్టపరంగా ఇబ్బందులు లేకుండా చూస్తామని చెప్పారు. అదాలత్ లో మాదిగలకు న్యాయం జరిగాలని కోరుకుంటున్నట్లు స్పష్టంచేశారు. బీజేపీ మాత్రమే సామాజిక న్యాయంపై గ్యారెంటీ ఇస్తుందని వారికి వివరించారు. ఈ విషయంలో మంద కృష్ణ మాదిగకు తాను అసిస్టెంట్ గా ఉంటానని భరోసానిచ్చారు. పరేడ్ గ్రౌండ్ వేదికగా శనివారం జరిగిన మాదిగ, ఉపకులాల విశ్వరూప మహాసభకు ముఖ్య అతిథిగా ప్రధాని హాజరయ్యారు.

ఈ సందర్భంగా మోడీ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేయాలనే తపనతో తాను ఇక్కడికి వచ్చినట్లు వెల్లడించారు. మాదిగ సముదాయం కోసం పోరాడిన టీఎన్ సదాలక్ష్మి, టీవీ నారాయణకు ఆయన నివాళులర్పించారు. మందకృష్ణను తన చిన్న తమ్ముడిగా ఆయన పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ 30 ఏండ్లుగా 'వన్ లైఫ్.. వన్ మిషన్' అంటూ పోరాడుతున్నారని కొనియాడారు. ఇప్పటి వరకు వర్గీకరణ అంశంపై మందకృష్ణ ఒక్కడే పోరాడారని, ఇక నుంచి ఈ పోరాటంలో తనను కూడా కలుపుకోవాలని మందకృష్ణను మోడీ కోరారు. తాను ప్రజల నుంచి ఏదీ అడిగేందుకు రాలేదని, స్వాతంత్ర్యం తర్వాత అధికారంలోకి వచ్చిన ఎన్నో పార్టీలు, ఎంతో మంది లీడర్లు వర్గీకరణపై హామీ ఇచ్చి మోసం చేశారని

..మిగతా 2 లో



# కరెంట్ కావాలా.. కాంగ్రెస్ కావాలా?

- తెలంగాణ రైతాంగం తేల్చుకోవాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- 3 గంటలు చాలు అని బరితెగించి ఎట్ల చెప్తడు?
- రేవంత్ రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్
- వేల కోట్లు పోయినా .. మోటార్లకు మీటర్లు పెట్టలే
- బీఆర్ఎస్.. పంటకోతలు.. కాంగ్రెస్..కరెంట్‌కోతలు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

టీపీసీసీ చీఫ్ మరోసారి తెలంగాణ రైతాంగంపై తన అవగాహన లేమిని ప్రకటించారని బీఆర్ఎస్‌వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఫైర్‌అయ్యారు. శనివారం ఆయన తెలంగాణ భవన్‌లో మాట్లాడుతూ.. గతంలో అమెరికాలో అజ్ఞానంతో మాట్లాడాడని అనుకున్నామని.. కానీ నిన్న కూడా 24 గంటల విద్యుత్ కాదు.. 3 గంటలు సరిపోతుందని నిస్సిగ్గుగా చెప్పారని మండిపడ్డారు. తెలంగాణలో అంతా చిన్న, సన్నకారు రైతులే అని.. మూడు గంటల విద్యుత్ అని చెప్పడం దుర్మార్గం అన్నారు. ఇప్పుడిప్పుడే తెలంగాణ రైతన్న ఒక దరికి వస్తున్నాడని.. మళ్లీ కాంగ్రెస్ వైఖరితో పదేళ్ల కిందట పరిస్థితిలోకి నెట్టబడతారని అర్థం అవుతోందన్నారు. రైతులను గతంలో బిచ్చగాళ్లతో పోల్చారని గుర్తుచేశారు. చిన్న, సన్నకారు రైతులకు 10 హెచ్‌పీ మోటార్ పెట్టుకుంటే 3 గంటల కరెంట్ చాలు అంటాడని.. అసలు వ్యవసాయానికి ఎన్ని హెచ్‌పీ మోటార్లు వాడాలో తెలియదన్నారు.

**క్రాప్ హాలిడేలు, పరిశ్రమలకు పవర్ హాలిడేలు**

'మీకు కరెంట్ కావాలా .. కాంగ్రెస్ కావాలా..? కాంగ్రెస్ హయాంలో ఉన్న పరిస్థితులు మీకు అనుభవాలను

..మిగతా 2 లో

## రాష్ట్రంలో ప్రధాని వరుస పర్యటనలు



- ఈ నెల 25, 26, 27 తేదీల్లో టూర్
- 25న కరీంనగర్ లో జనగర్జన సభకు హాజరు
- 26న నిర్మల్, 27న హైదరాబాద్ లో భారీ రోడ్ షో

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోడీ తెలంగాణలో వరుస పర్యటనలు కొనసాగనున్నాయి. ఈనెల 25, 26, 27 తేదీల్లో తెలంగాణలో ప్రధాని పర్యటించనున్నారు. వరుసగా మూడ్రోజుల పాటు బీజేపీ ప్రచారం హోరెత్తనుంది. ఈనెల 23తో ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తవుతాయి. ఈనేపథ్యంలో ప్రధాని ఇక్కడే మూడ్రోజుల పాటు మకాం వేయనున్నారు. ఈనెల 25న కరీంనగర్ జన గర్జన సభలో ప్రధాని పాల్గొననున్నారు. 26న నిర్మల్ జన గర్జన సభలో పాల్గొననున్నారు. 27న హైదరాబాద్ లో మోడీ భారీ రోడ్ షో నిర్వహించాలని బీజేపీ ప్లాన్ చేస్తోంది. రూట్ మ్యాప్ పై కసరత్తు చేస్తోంది. రోడ్ షో నిర్వహించాలనుకుంటే ఎల్బీనగర్ నుంచి శేరిలింగంపల్లి వరకు పలు అసెంబ్లీ స్థానాలు కవర్ అయ్యేలా చూడాలని పార్టీ భావిస్తోంది.

## 'ఎర్రబెల్లి' చీప్ పాలిటిక్స్..



- పాలకుర్తిలో ఓటమిని ఒప్పుకున్న దయాకర్
- యశస్వినిరెడ్డి అభ్యర్థిత్వానికి ఎలాంటి ఢోకా లేదు
- ఎంత గింజుకున్నా.. ఇవే నీకు చివరి ఎన్నికలు
- నా కోడలు చేతిలో నీకు ఘోర పరాభవం తప్పదు
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపై ఝాన్సీరెడ్డి ఫైర్
- ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి 'ఎర్రబెల్లి' తొత్తు
- బీఆర్ఎస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఝాన్సీరెడ్డి పిలుపు

..మిగతా 2 లో

## ఒక భుజంపై అక్బరుద్దీన్.. మరో భుజంపై అసదుద్దీన్



- ముఖ్యమంత్రి వారిని మోస్తున్నారు
- కేసీఆర్, కేటీఆర్ ఓటమి ఖాయం
- అక్రమంగా సంపాదించిన ప్రతి పైసా కక్కిస్తం
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అరాచకమే
- 'కారు' చీకటిని, 'మసక' చీకటిని పారద్రోలాలి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

..మిగతా 2 లో



## మళ్లీ కేసీఆర్‌ను గెలిపిస్తే 'గిరిజన బంధు'

- కేసీఆర్ పాలనకు ముందు తండాల పరిస్థితి ఎట్లుండే?
- రాష్ట్రం వచ్చినంక తండాలను పంచాయతీలు చేసినం
- 4.50 లక్షల ఎకరాల భూములకు పోడు పట్టాలు
- 'కృష్ణా' నీళ్ల కోసం కర్ణాటకతో కాంగ్రెసోళ్లు కొట్లాడుతరా?
- గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీశ్‌రావు

..మిగతా 2 లో

# రైతుల వడ్లకు కనీసం రూ. 2000 కూడా ఇవ్వరా?



## కేసీఆర్ వడ్లను క్వింటాల్ కు రూ. 4250 అమ్ముకుండు

## టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఫైర్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

కేసీఆర్ ఫామ్ హౌస్ లో 200 ఎకరాల్లో వరి పండించి.. కావేరీ సీడ్స్ కు క్వింటా రూ.4250 చొప్పున అమ్ముకుండు.. కోటి 80 లక్షలు సంపాదించాడని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ రైతుల వడ్లను కేసీఆర్ ప్రభుత్వం క్వింటా రూ.2 వేల చొప్పున కూడా కొనడం లేదు. కేసీఆర్ ఇదేనా రైతులపై నీకున్న ప్రేమ... ఇదేనా నువ్వు చెప్పే రైతు ప్రభుత్వం? అని ఆయన ప్రశ్నించారు. శనివారం బెల్లంపల్లి, రామగుండం, ధర్మపురిలలో కాంగ్రెస్ పార్టీ ప్రచార సభల్లో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కేసీఆర్ అవినీతికి మేడిగడ్డ బలైందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల్లో జరిగిన ప్రతీ అవినీతికి కేసీఆర్ కుటుంబానిదే బాధ్యత అన్నారు. "తుమ్మిడిహట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ మెడిగడ్డకు తీసుకెళ్లిండు..మేడిగడ్డ కుంగిపోయింది.. అన్నారం మిగిలిపోయింది. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం వాన వస్తేనే కుంగిపోయింది..అంత పెద్ద ప్రాజెక్టును ఇసుక మీద ఎవరైనా కడతారా?. అదేమైన

..మిగతా 2 లో

# కరెంట్ కావాలా.. కాంగ్రెస్ కావాలా?

**మొదటిపేజీ తరువాయి**

గుర్తుచేసుకోండి. కాంగ్రెస్ హయాంలో ఏనాడైనా 3, 4 గంటల కరెంట్ వచ్చిందా గుర్తు చేసుకోండి. అర్ధరాత్రి కరెంట్ వస్తే జాగారాలు చేసిన రోజులు గుర్తుచేసుకోండి. కాలిపోయిన మోటార్లు, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్ స్టేషన్లు ముందు ధర్నాలు, నిరసనలు చేశాం. చేల గట్ల మీద పాములు, తేలు కుట్టి జరిగిన మరణ మృదంగాన్ని మరోసారి గుర్తు చేసుకోండి. కాంగ్రెస్ హయాంలో రైతన్నలకు క్రాప్ హాలిడేలు, పరిశ్రమలకు పవర్ హాలిడేలు ఇది కాంగ్రెస్ విధానం. రైతుల కంట కన్నీరు చూడాలన్నట్లు మిత్తీలకు అప్పుల తెచ్చిన పంటలు ఎండిపోవాలన్ని రేవంత్ రెడ్డి మాటలు మరోసారి ఆలోచించండి.' అని కేటీఆర్ రైతులను కోరారు.

**24 గంటల కరెంట్ ప్రాణపదం**

'3 ఎకరాలకు మూడు గంటల చాలు అని రేవంత్ రెడ్డి బరితెగించి చెబుతున్నారు. తెలంగాణ వచ్చాక మేం ఏం చేశామో మీ కళ్ల ముందు ఉంది. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి, సాగు నీటి ప్రాజెక్టులను కాలంతో పోటీ పడి నిర్మించాం.. బోర్ల మీద ఆధారపడి వ్యవసాయం చేసే రైతులకు 24 గంటల కరెంట్ ప్రాణ పదం అని భావించి ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఈ రోజు తెలంగాణలో కాలిపోయే మోటార్లు లేవు, కాలిపోయే ట్రాన్స్ ఫార్మర్లు లేవు. ఎన్ని గంటలు మోటార్లు నడిపిన బిల్లులు లేవు కాలువల మీద ఎన్ని మోటార్లు పెట్టుకున్నా మిమ్మలను అడిగేవారు లేరు. ఉచిత విద్యుత్ కోసం ప్రతి నెల వెయ్యి కోట్ల రూపాయలు చొప్పున ప్రతి సంవత్సరం 12 వేల కోట్లు ఖర్చు పెడుతుంది.' అని కేటీఆర్అన్నారు.

**బ్లాక్ మెయిల్‌చేసినా తలొగ్గలేదు**

ఒక వైపు బీజేపీ మెడపై కత్తి పెట్టి మోటార్లకు మీటర్ల పెట్టకపోతే రుణాలు ఇవ్వమని బ్లాక్ మేల్ చేసినా తలొగ్గ లేదు. 30 వేల కోట్లు వదులుకున్నాం.. తప్పా మీటర్లు పెట్టలేదు రైతులకు అన్యాం చేయలేదు. ధాన్యం పండించే దానిలో 15వ స్థానంలో ఉన్న తెలంగాణ ఇప్పుడు నెంబర్ వన్‌కు చేరింది. రాబంధుల కాలం పోయింది పోయింది రైతుబంధు రాజ్యం వచ్చింది. తెలంగాణ కోటి ఎకరాల మాగాణి అయ్యింది. బీఆర్ఎస్ అంటే పంట కోతలు.. కాంగ్రెస్ అంటే కరెంటు కోతలు.

**రైతులు నిలదీయాలని పిలుపు**

కాంగ్రెస్ ఉదయ్ పూర్ డిక్లరేషన్ ఉదయించకుండా అస్తమించిందని ఎద్దేవా చేశారు. ఇక ఇతర డిక్లరేషన్లు చిత్తు కాగితాలతో సమానం. రేవంత్ రెడ్డి రైతాంగానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నేతలను 3 గంటల కరెంట్‌పై రైతులు నిలదీయాలని కోరారు. కాంగ్రెస్ వచ్చేది లేదు సచ్చేది లేదని.. కొడంగల్‌లో రేవంత్ ఓడిపోతున్నాడని కేటీఆర్ జోస్యం చెప్పారు.

# 'ఎర్రబెల్లి' చీప్ పాలిటిక్స్..

**పాలకుర్తి, విశాల భారతి:**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్వినిరెడ్డి నామినేషన్ తిరస్కరిస్తారని బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తిప్పికొట్టారు. అది వాస్తవం కాదని, యశస్వినిరెడ్డి అభ్యర్థిత్వానికి ఎలాంటి డోకా లేదని స్పష్టం చేశారు. ఎర్రబెల్లి చీప్‌పాలిటిక్స్‌లో భాగమే ఈ ప్రచారమని, ఆయన చిల్లర రాజకీయాలను పాలకుర్తి ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. ఓటమి భయంతోనే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ దుష్ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. శనివారం పీఏసీ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్వినిరెడ్డితో కలిసి తొర్రూరులోని పార్టీ ఆఫీస్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఝాన్సీరెడ్డి మాట్లాడారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ గ్రాఫ్ ను చూసి తట్టుకోలేక ఎర్రబెల్లి దయాకర్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. పూటకో అబద్ధపు ప్రచారంతో ఊసరవెల్లిలా ప్రవర్తిస్తున్నారని ఝాన్సీరెడ్డి నిప్పులు చెరిగారు.

**నా పౌరసత్వం విషయంలోనూ కుట్రలే..**

ఎన్నికల్లో ఝాన్సీరెడ్డి పోటీ చేస్తే గెలవననే భయంతోనే నా సిటిజన్‌షిప్ విషయంలోనూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కుట్రలు చేశారని ఝాన్సీరెడ్డి ఆరోపించారు. పౌరసత్వం రాకపోతే పోటీ చేయదు.. ఇక తనకు తిరుగులేదని ఎర్రబెల్లి భావించారని, కానీ యశస్వినిరెడ్డిని బరిలోకి దించడంతో షాక్ తిన్నారన్నారు. ప్రస్తుతం యశస్వినిరెడ్డికి వస్తున్న ఆదరణను చూసి ఎర్రబెల్లిలో వణుకు మొదలైందన్నారు. రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరుగుతుండటంతో యశస్వినిరెడ్డి నామినేషన్ చెల్లదంటూ తన అనుచరులతో దుష్ప్రచారం చేయిస్తున్నారన్నారు. కానీ యశస్విని అభ్యర్థిత్వానికి ఎలాంటి సమస్యలేదని ఝాన్సీరెడ్డి స్పష్టం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా దిండిగల్ మండలం చింతలపల్లిలో తనకు ఉన్న ఓటర్ ఐడెంటిటీ కార్డును కూడా యశస్వినిరెడ్డి పాలకుర్తి రిటర్నింగ్ ఆఫీసర్, అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్‌కు సమర్పించారని తెలిపారు. ఏవేవో రూల్స్‌అంటూ బీఆర్ఎస్ లీడర్లు గాలి పుకార్లు సృష్టిస్తున్నారని ఫైర్ అయ్యారు. ఏదో ఒక రకంగా కాంగ్రెస్ కార్యకర్తలను అయోమయానికి గురి చేయడానికి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఆయన టీమ్ పని చేస్తున్నారని ఆరోపించారు.





టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పాలకుర్తి నుంచి పోటీ చేస్తున్నారంటూ గతంలో 'ఎర్రబెల్లి' తప్పుడు ప్రచారం చేయించారని, ఇది కూడా అలాంటి ప్రచారమేనని స్పష్టం చేశారు.

**ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి ఎర్రబెల్లి తొత్తు: కాకిరాల హరిప్రసాద్**

ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి మంత్రి ఎర్రబెల్లికి అమ్ముడు పోయాడని తొర్రూరు పీఏసీ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్ విమర్శించారు. ఝాన్సీరెడ్డి ఫ్యామిలీ నుంచి ఎవరికీ టికెట్ రాదని, తనకే కాంగ్రెస్ టికెట్ అంటూ ప్రచారం చేసుకున్న ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి మంత్రి ఎర్రబెల్లికి అమ్ముడు పోయి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారని ఫైర్అయ్యారు.తిరుపతిరెడ్డి ఎర్రబెల్లితో కలిసి ఎన్ని కుయుక్తులు పన్నినా పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, యశస్వినిరెడ్డి చేతిలో ఎర్రబెల్లి ఓడిపోవడం పక్కా అని 'కాకిరాల' ధీమా వ్యక్తం చేశారు.

**బీఆర్ఎస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి**

యశస్వినిరెడ్డి నామినేషన్ పై బీఆర్ఎస్ నాయకులు లేనిపోని వదంతులు సృష్టిస్తున్నారని, వాటన్నింటిని తిప్పికొట్టాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఝాన్సీరెడ్డి పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పాలకుర్తిలో బరిలో నిలిచేది, చివరికి గెలిచేది యశస్వినిరెడ్డియేనని అన్నారు. యశస్వినిరెడ్డి చేతిలో ఎర్రబెల్లి దయాకర్ రావుకు నామినేషన్‌రోజే ఓటమి ఖాయమైందన్నారు. ఇక ఆమె మెజారిటీ కోసమే ప్రచారం చేసుకోవాల్సి ఉందన్నారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు గురించి వివరించాలన్నారు. పోలీసులను గుప్పిట్లో పెట్టుకున్న 'ఎర్రబెల్లి' కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. ఎర్రబెల్లి బెదిరింపులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఝాన్సీరెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చాక కార్యకర్తలను అన్ని విధాల చూసుకుంటానని, పార్టీలోకి కొత్తగా వచ్చినవాళ్లను కలుపుకొని పోవాలని సూచించారు.

# ఒక భుజంపై అక్బరుద్దీన్.. మరో భుజంపై అసదుద్దీన్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ సీఎం కేసీఆర్ ఒక భుజంపై అక్బరుద్దీన్, మరో భజంపై అసద్ ను పెట్టుకుని తిరుగుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు . శనివారం సోమాజిగూడలో బీఆర్ఎస్ నుంచి గోషామహల్ టికెట్ ఆశించిన భంగపడ్డ ప్రేమ్ సింగ్ అలాగే , నాగార్జునసాగర్ కు చెందిన పలువురు నేతలు కూడా బీజేపీలో చేరారు . ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ .. ఎన్నికలకు ముందు సీట్ల కోసం చేరుతుంటారు.. ఇది సహజంగా జరిగే ప్రక్రియ అని, కానీ బీజేపీలో ప్రేమ్ సింగ్ రాథోడ్ ఏం ఆశించకుండా చేరుతున్నారని తిరిగి ఆయన తన ఇంటికి చేరుకున్నారని అన్నారు . మోడీ ఈ నెల 26, 27 తేదీల్లో తెలంగాణలో పర్యటించే అవకాశం ఉందని అయన తెలిపారు. పీఎం తో పాటు అమిత్ షా, యోగి, రాజ్‌నాథ్ సింగ్, హిమాంత బిశ్వ శర్మ, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మహారాష్ట్ర సీఎం షిండే, శివసేన మంత్రులు, ఎమ్మెల్యేలు వస్తారని తెలిపారు . 111 మంది అభ్యర్థులు బీజేపీ తరపున నామినేషన్ దాఖలు చేశారని , ఎన్డీయే భాగస్వామిగా ఉన్న జనసేన 8 స్థానాల్లో పోటీ చేస్తోందని తెలిపారు . దీపావళి తర్వాత విస్తృత ప్రచారం చేస్తామన్నారు . కాంగ్రెస్, బీఆర్ఎస్ బీజేపీపై అబద్ధపు ప్రచారం చేస్తోందన్నారు. మజ్లీస్, బీజేపీ ఒక్కటేనని అబద్ధాలు చెబుతున్నారని తెలిపారు . మా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు మజ్లీస్ తో కలవబోమని , మత కలహాలు చేసే పార్టీతో మేము కలిసేది లేదని తేల్చి చెప్పారు. మజ్లీస్ తో లాభపడింది, పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. కర్ణాటక ప్రజల నెత్తిన కాంగ్రెస్ భస్మాసుర అస్త్రం పెట్టిందన్నారు . ఐదేండ్లలో చేయాల్సిన నష్టం 5 నెలల్లోనే జరిగిపోయిందని తెలిపారు. పదేళ్లుగా కాంగ్రెస్ నేతలకు అధికారం లేదు.. అవురావురుమంటున్నారు..వాళ్ళు అధికారంలోకి వస్తే అరాచకమే సృష్టిస్తారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ రెండుచోట్ల, మంత్రి కేటీఆర్ సిరిసిల్లలో ఓడిపోవడం ఖాయమన్నారు. కేసీఆర్ కుటుంబం అక్రమంగా సంపాదించిన ప్రతి రూపాయిని కక్కిస్తామని తెలిపారు . అవినీతి, కుట్ర, మోసపూరిత పార్టీల నుంచి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత బీజేపీపై ఉందన్నారు. తెలంగాణలో కుటుంబ, అవినీతి, నియంతృత్వ చీకటి అలుముకుందని ఈ చీకటి డిసెంబర్ 3తో రాష్ట్రంలో కమ్ముకున్న 'కారు' అధికారంలోకి వస్తామనుకుంటున్న 'మసక' కాంగ్రెస్ చీకటి నుండి పారద్రోలాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు .

# రైతుల వడ్లకు కనీసం రూ. 2000 కూడా ఇవ్వరా?

**మొదటిపేజీ తరువాయి**

పేక మేడనా? ఇసుకపై బ్యారేజీ కడితే అది కుంగిపోయింది..మేడిగడ్డ అణా పైసకు పనికిరాదు.. అన్నారం అక్కరకు రాదు" అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. బెల్లంపల్లిలో దుర్గం చిన్నయ్య, చెన్నూరులో బాల్క సుమన్ లను ఈ గడ్డ నుంచి తరిమికొట్టాలని.. వాళ్ల అరాచకాలు, దుర్మార్గాలను అంతం చేయాలని పిలుపునిచ్చారు రేవంత్ రెడ్డి. కాకా వెంకటస్వామి కృషి ఫలితంగా కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాణం పోసుకుందన్నారు. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ఢిల్లీలో నిలబెట్టిన గొప్ప వ్యక్తి కాకా వెంకటస్వామి అని.. నిరంతరం తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ఆలోచించిన మహోన్నత వ్యక్తి అన్నారు రేవంత్ రెడ్డి. వివేక్ వెంకటస్వామి వ్యాపారం చేసి కష్టపడి డబ్బులు సంపాదించారని , బాల్క సుమన్ ఏ వ్యాపారం చేసి కోట్లు సంపాదించాడో చెప్పాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కల్వకుంట్ల కుటుంబం మంచిర్యాల జిల్లాను నిర్లక్ష్యం చేసిందని చెప్పిన రేవంత్.. వివేక్, వినోద్ గెలిస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఇక్కడి కార్యకర్తలకు కాకా కుటుంబం అండగా ఉంటుందని.. కాకా కుటుంబాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ విజయం ఖాయమైందని, ఆడబిడ్డల ఆశీర్వాదంతో.. రామగుండంలో కాంగ్రెస్ గెలవబోతోందని రేవంత్ రెడ్డి అన్నారు. సింగరేణికి దేశంలో గొప్ప చరిత్ర ఉందని... సింగరేణి ఉత్పత్తే.. దేశం వెలుగులకు కారణని చెప్పారు. తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపిందే కాంగ్రెస్ అని.. తెలంగాణ ప్రకటన ఆలస్యం అయితే.. ఢిల్లీలో ఒత్తిడి తెచ్చామని తెలిపారు. సబ్బండవర్గాలను ఏకం చేసిందే కాంగ్రెస్ పార్టే అన్నారు. సింగరేణి కార్మికుల పోరాటమే.. తెలంగాణ రాష్ట్రమన్నారు. 60 ఏళ్ల ఏండ్ల కలను సాకారం చేసిందే కాంగ్రెస్ అన్నారు. సింగరేణి కార్మికులకు కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేరాయా?.. ఓపెన్ కాస్ట్ మైనింగ్ మూసేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రామగుండం ఎమ్మెల్యే ఒక బందిపోటు దొంగని రేవంత్ నిప్పులు చెరిగారు. సింగరేణి ఎన్నికల్లో గెలిచే సత్తా కేసీఆర్ కు లేదని.. అందుకే హైకోర్టుకెళ్లి వాయిదాలు తెచ్చుకున్నారని విమర్శించారు. కాకా చొరవతోనే సింగరేణి బతికిందని చెప్పారు రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్నారు. రాష్ట్రంలో ఉన్న రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను సంవత్సరం తిరిగే లోపు భర్తీ చేయాలంటే కాంగ్రెస్ గెలవాలని... పేదలు ఇళ్లు కట్టుకోవడానికి రూ 5.లక్షలు రావాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి



తీరాలన్నారు. రేషన్ షాపుల్లో సన్నబియ్యం ఇవ్వాలన్నా.. రూ.500లకే ఇంటికి సిలిండర్ రావాలన్నా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రేవంత్ రెడ్డి అన్నారు. ఉచిత కరెంటు కాంగ్రెస్ పార్టీ పేటెంట్..కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చి తీరుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ధరణి తీసేస్తే రైతు బంధు రాదని కేసీఆర్ అబద్ధపు ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు. ధరణి రాకముందు 2018లో రైతు బంధు ఎలా ఇచ్చారు? అని ప్రశ్నించారు. ధరణి కంటే మెరుగైన సాంకేతికతను కాంగ్రెస్ తీసుకొస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతు భరోసా ద్వారా రైతులకు ప్రతీ ఎకరానికి ఏటా రూ.15వేలు, రైతు కూలీలకు ప్రతీ ఏటా రూ.12వేలు అందిస్తామన్నారు రేవంత్ రెడ్డి.

# మళ్లీ కేసీఆర్‌ను గెలిపిస్తే 'గిరిజన బంధు'

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ముందు తండాల పరిస్థితి ఏందీ..? ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందో ఆలోచన చేయాలని బీఆర్ఎస్‌నేత, మంత్రి హరీశ్‌రావు గిరిజనులకు సూచించారు. బీఆర్ఎస్‌ఆధ్వర్యంలో మేడ్చల్‌జిల్లా శామీర్‌పేటలో నిర్వహించిన గిరిజన సమ్మేళనానికి హరీశ్‌రావు మంత్రులు సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎంపీ సీతారాం నాయక్, పలువురు కార్పొరేషన్ల చైర్మన్లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుంచి సమ్మేళనానికి వచ్చిన గిరిజన ప్రజాప్రతినిధులకు పేరు పేరున అభినందనలు తెలిపారు. కేసీఆర్‌కు ముందు.. కేసీఆర్‌కు తర్వాత అని ఒక్కసారి గుండె మీద చెయ్యి వేసుకొని ఆలోచన చేయాలన్నారు. ఆనాడు తాగునీళ్ల కోసం ఎంత కష్టపడ్డారో చూడాలన్నారు. నారాయణ ఖేడ్‌లో బిందెలతో ఎన్నో పోరాటాలను జరిగిన గుర్తు చేశారు.

**ఎన్నో పోరాటాలు.. ఎన్నో ఉద్యమాలు**

తెలంగాణలో తాగునీటి కష్టాలు లేవని, మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి మంచి నీళ్లు ఇస్తున్నామన్నారు. 2009లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో తాండాలను గ్రామ పంచాయతీలు చేస్తామని పెట్టిందని.. మరి చేసిందా అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత అన్ని తాండలను గ్రామ పంచాయతీలు చేశారన్నారు. ఆనాడు తండాలను గ్రామ పంచాయతీలు చేయాలని ఎన్నో పోరాటాలు.. ఎన్నో ఉద్యమాలు జరిగాయన్నారు. తాను కూడా తండాలను గ్రామ పంచాయతీలుగా చేయాలని పోరాటంలో పాల్గొన్నట్లు తెలిపారు. 4.50లక్షల ఎకరాల పోడు భూములకు సీఎం కేసీఆర్ పట్టాలు ఇచ్చారని.. ఆ భూములకు రైతుబంధు ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ప్రతి గిరిజన బిడ్డ చదువుకోవాలని గిరిజన గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిందని, విదేశీ విద్య పథకం పెట్టి ఎందరికో విదేశీ విద్యను అందించిందన్నారు.

**ఆత్మగౌరవంతో బతకాలని..**

గిరిజన బిడ్డలు ఆత్మగౌరవంతో బతకాలని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు. బంజారాహిల్స్‌లో గిరిజన ఆదివాసీ బిడ్డలు ఆత్మగౌరవంతో బతకాలని బంజారా, ఆదివాసీ భవనాలను కట్టించారన్నారు. విద్య, ఉద్యోగాల్లో 10శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. రిజర్వేషన్లతో ఎంతో మంది గిరిజన బిడ్డలు డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యారన్నారు. గిరిజన గూడేలకు, తండాలకు త్రీ ఫేజ్ కరెంట్ ఏర్పాటు చేశారన్నారు. మళ్లీ కేసీఆర్ వస్తే గిరిజనబంధు ఇస్తారన్నారు. గ్రామ పంచాయతీలు కొత్తవి కట్టుకుంటున్నామని, అలాగే తండాల్లో బంజారా భవనాలు కట్టుకుందామన్నారు.

**కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు వేయాలి?**

ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనలకు ఎంతో మేలు చేశారని, పెట్టుబడులు లేక అప్పులు ఆనాడు చేశారని.. కానీ ఇప్పుడు కేసీఆర్ ఇస్తున్న రైతుబంధు గిరిజనులకు వరంగా మారిందని మంత్రి తెలిపారు. కొంతమంది ప్రతిపక్ష పార్టీల నాయకులు రైతుబంధు దండగ, దుబారా అంటున్నారన్నారు. ఎన్నికల్లో గెలువగానే ప్రతి రేషన్‌కార్డు ఉన్న వారికి సన్న బియ్యం ఇస్తామని, గ్యాస్ సిలిండర్ రూ.400 ఇస్తామన్నారు. మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ ఒక్కవైపు ఉంటే.. మాట తప్పని కేసీఆర్ ఒకవైపు ఉన్నారన్నారు. మీరంతా సేవాలాల్, కొమరం భీం వారసులని.. అందరూ సరైన ఆలోచన చేయాలన్నారు. అన్నం తిన్న రేవు మరవొద్దని.. కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ కల్యాణ లక్ష్మి, రైతుబంధు బంధు ఇవ్వలేదని.. అలాంటప్పుడు ఎందుకు కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. ఆనాడు ప్రభుత్వ హాస్పిటల్స్ ఎలా ఉండే.. ఇప్పుడు ఎలా ఉన్నాయన్నారు. పని తనం తప్ప పగ తనం తెల్వదని.. 24 గంటలు ప్రజల కోసం ఆలోచన చేసే వ్యక్తి మన ముఖ్యమంత్రినన్నారు.

**డిసెంబర్ 3 తర్వాత రుణమాఫీ**

టికెట్లు ఇవ్వాలి అంటే కర్ణాటక వాళ్లు.. ఓటర్లకు డబ్బులు ఇవ్వాలి అంటే కర్ణాటక కాంగ్రెస్ వాళ్లు.. ప్రచారం కోసం కర్ణాటక ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వస్తున్నారన్నారు. తెలంగాణకు కృష్ణా నదిలో నీళ్ల పంచాయతీ ఉన్నది.. మరి అలాంటప్పుడు కర్ణాటకతో కాంగ్రెస్ వాళ్లు కొట్లాడుతారా..? అని ప్రశ్నించారు. బ్రిజేష్‌ట్రిబ్యునల్ పంచాయతీ ఇంకా ఉందని.. ఐటీ కంపెనీలు ఎన్నో ఇక్కడ ఉన్నాయని.. ఇక్కడ ఉన్న అంతర్జాతీయ కంపెనీలు కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తారన్నారు. రైతు రుణమాఫీ ఇచ్చామని.. మిగతా రూ.4వేలకోట్లు సైతం ఈసీ అనుమతి ఇస్తే పూర్తిగా రుణమాఫీ చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు రుణమాఫీ చేయకుండా అడ్డుకుంటుందని ఆరోపించారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమని.. వచ్చే నెల 3వ తేదీ తర్వాత రుణమాఫీ చేసుకుందామన్నారు.

# త్వరలో ఎస్సీ వర్గీకరణ కమిటీ

**మొదటిపేజీ తరువాయి**

విమర్శలు చేశారు. వాళ్లు చేసిన పాపానికి తాను క్షమాపణలు చెబుతున్నానని, వారి పాపాలను ప్రక్షాళన చేసి ప్రాయశ్చితం చేసుకుంటానని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల సామర్థ్యాన్ని ప్రపంచమంతా కొనియాడుతోందని, కానీ ఇక్కడి ప్రభుత్వ విధానాల కారణంగా అందరూ నిరాశ చెందారన్నారు. మాదిగలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని మోడీ విమర్శించారు. ఎంతో మంది యువకులను బలి తీసుకున్నాక కానీ కాంగ్రెస్ తెలంగాణను ఇవ్వలేదని ఫైరయ్యారు. తెలంగాణ ఏర్పడ్డాక దళిత ముఖ్యమంత్రిని సీఎం చేస్తానని కేసీఆర్ హామీ ఇచ్చి ఆయనే గద్దెనెక్కారని ధ్వజమెత్తారు. దళిత బంధుతో కేవలం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, వారి బంధువులకు, అనుచరులకు లాభం జరిగిందని ఆరోపణలు చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల పేరిట దోపిడీ జరుగుతోంది.. ఆ స్కీమ్స్ అన్నీ స్కామ్స్ గా మిగిలిపోయాయని విరుచుకుపడ్డారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ దళిత వ్యతిరేక పార్టీలని ప్రధాని మోడీ మండిపడ్డారు. అంబేద్కర్ ను కూడా కాంగ్రెస్ వ్యతిరేకించిందని ఫైరయ్యారు. కాంగ్రెస్ హయాంలో పార్లమెంట్ లో కనీసం అంబేద్కర్ ఫొటో కూడా పెట్టలేదని, కానీ బీజేపీ అధికారంలోకి వచ్చాక సెంట్రల్ హాల్ లో ఫొటోతో పాటు అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చి గౌరవించామని చెప్పారు. బాబు జగ్జీవన్ రామ్ ను రాజకీయంగా కాంగ్రెస్ అణిచివేసిందని పేర్కొన్నారు. దళితులను అణిచివేసేందుకు ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని కాంగ్రెస్ వదులుకోదని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఇప్పుడు ఇండియా పేరిట కూటమిని ఏర్పాటుచేసిందని, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జాతీయవాదమంటూ జెండా పట్టుకుని తిరుగుతున్నారని మోడీ చురకలంటించారు. రాంవిలాస్ పాశ్వాన్ కు రాజ్యసభ సీటు ఇవ్వాలని సమర్థిస్తే నితీష్ వ్యతిరేకించారని ఫైరయ్యారు. అవినీతిలోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని మోడీ విమర్శలు గుప్పించారు. ఒక ప్రభుత్వం.. మరొక ప్రభుత్వంతో అభివృద్ధి పనుల కోసం సహకరించుకోవడం చూశామని, కానీ బీఆర్ఎస్, ఆమ్ ఆద్మీ పార్టీ మాత్రం కరప్షన్ లో పరస్పరం సహకరించుకుంటున్నాయని మోడీ ఎద్దేవాచేశారు. ఈ రెండు పార్టీలు వందల కోట్ల లిక్కర్ స్కామ్ లో అవినీతికి పాల్పడ్డాయని ఆరోపణలు చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ కు మిత్ర పార్టీ ఆప్ అని, ఆప్ కు కాంగ్రెస్ మద్దతు తెలుపుతోందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పైపైన కొట్లాడుకుంటూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలంగాణ ఎన్నికల్లో ఒకవైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఉంటే.. మరొక వైపు బీజేపీ ఉందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కు అధికారం ఉంటే చాలని, కానీ బీజేపీకి అభివృద్ధి, సామాజిక సాధికారత కావాలన్నారు.

ఈ ఖరీఫ్ సీజన్ లో 20 లక్షల మెట్రిక్ టన్ బాయిల్డ్ రైస్ కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రధాని మోడీ స్పష్టంచేశారు. కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయొద్దని హెచ్చరించారు. బంగారు లక్ష్మణ్ తన గురువని, తాను ఆయన వద్దే పనిచేసిన వ్యక్తినని మోడీ చెప్పుకొచ్చారు. తెలంగాణ మాదిగ సమాజానికి జరిగిన అన్యాయాన్ని తాను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు చెప్పారు. 30 ఏండ్లుగా కృష్ణ మాదిగ నిరంతర పోరాటం చేశారని, తన యవ్వనాన్ని పోరాటానికి ధారపోశారన్నారు. కృష్ణ మాదిగ పోరాటానికి తాను తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. 30 ఏండ్ల పాటు అహింసతో సాగిన పవిత్ర పోరాటానికి మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. మాదిగలకు జరుగుతున్న అన్యాయానికి ముగింపు పలికేందుకు కట్టుబడి ఉన్నానని ఆయన హామీ ఇచ్చారు.

**బీజేపీకి ఓటేద్దాం.. మోడీకి అండగా నిలుద్దాం – ఎమ్మార్పీఎస్‌వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**

మాదిగలు మొత్తం పెద్దన్న లాంటి ప్రధాని మోడీకి అండగా నిలవాలని, వచ్చే ఎన్నికల్లో బీజేపీకి మాత్రమే ఓటేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సంచలన వ్యాఖ్యలు చేశారు. నో.. బీఆర్ఎస్.., నో కాంగ్రెస్.. ఓట్ ఫర్ బీజేపీ అని వ్యాఖ్యానించారు. పెద్దన్న మోడీకి అండగా ఉందామని నినదించారు. పరేడ్ గ్రౌండ్ వేదికగా శనివారం జరిగిన మాదిగ, ఉపకులాల విశ్వరూప మహాసభలో ఆయన మాట్లాడారు. గతంలో మాదిగ అని చెప్పుకోవడానికి సిగ్గుపడ్డామని, తమను కనీసం మనుషులుగా కూడా చూడలేదని, మాదిగోళ్లని, అంటరాని వాళ్లని హీనంగా చూశారని మంద కృష్ణ భావోద్వేగంతో ప్రసంగించారు. తమను పశువుల కంటే హీనంగా చూశారని తెలిపారు. అంటరానివాళ్ల కింద లెక్కపెట్టి దూరం పెట్టారని పేర్కొన్నారు. ఇతర కులస్తులకు ఎదురెళ్లినా, ముట్టుకున్నా మైల పట్టిందని భావించేవారని, కులం పేరు చెప్పడానికి కూడా భయపడే పరిస్థితి ఎదుర్కొన్నట్లు ఆయన తెలిపారు. కానీ దేశానికి, తమ జాతికి పెద్దన్నగా మోడీ నిలిచారనా మంద కృష్ణ కొనియాడారు. సామాజిక న్యాయం గురించి మాట్లాడేది బీఆర్ఎస్, కాంగ్రెస్ అయితే.. వాటిని నిజం చేసేది బీజేపీ మాత్రమేనని మంద కృష్ణ వెల్లడించారు. కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేసిన సమయంలో నిమ్మరసం అందించి దీక్ష విరమింపజేసిన వారిలో తానున్నానని, అయినా కేసీఆర్ మాదిగలను అణిచివేశారని, జైల్లో పెట్టారని మండిపడ్డారు. మాదిగలకు అన్యాయం జరుగుతోందని పోరాటం ప్రారంభించి 30 ఏండ్లయిందని మంద కృష్ణ సభా ముఖంగా చెప్పుకొచ్చారు. విద్య, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో మాదిగలు చాలా వెనుకబడ్డారని పలు కమిషన్ల నివేదికలు కూడా స్పష్టంచేశాయని తెలిపారు. ఇప్పటికైనా వర్గీకరణ డిమాండ్ ను పరిష్కరించాలని మోడీని ఆయన కోరారు. అప్పుడే అంబేద్కర్, దీన్ దయాళ్ కల నిజమవుతుందన్నారు. దీనికి న్యాయం చేసే బాధ్యత మోడీపై ఉందని, మోడీ తలుచుకుంటే కానిదేదీ లేదని కొనియాడారు. తమకున్న ఏకైక విశ్వాసం మోడీయేనని మంద కృష్ణ వెల్లడించారు. కేసీఆర్ కేబినెట్ లో 18 మంత్రులుంటే ఒక్క మాదిగ మంత్రి కూడా లేరని మండిపడ్డారు. ఈ సమాజంలో మాదిగలు, మాదిగ ఉప కులాలను హీనంగా చూసిన దశ నుంచి ఇప్పుడిప్పుడే చైతన్యం వంతులమవుతున్నామని పేర్కొన్నారు. వర్గీకరణపై నిర్ణయం తీసుకోవాలని మోడీకి ఆయన విజ్ఞప్తి చేశారు. తమకు అండగా ఉంటానన్న మోడీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇది తాము ఊహించని కల అన్నారు.

**త్వరలోనే ఎస్సీ వర్గీకరణపై కమిటీ మాదిగల సభలో, మందకృష్ణ సమక్షంలో మోడీ సంచలన ప్రకటన**

త్వరలోనే ఎస్సీ వర్గీకరణపై ఒక కమిటీ వేస్తామని ప్రధాని నరేంద్ర మోడీ సంచలన ప్రకటన చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం చేస్తున్న పోరాటానికి తాము మద్ధతుగా వుంటామని మోడీ హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి వున్నామని .. మాదిగలకు న్యాయం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. శనివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన మాదిగ ఉపకులాల విశ్వరూప సభలో ఆయన ప్రసంగిస్తూ.. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో అంబేద్కర్ ఫోటో కూడా కాంగ్రెస్ పెట్టనివ్వలేదని మోడీ దుయ్యబట్టారు. అంబేద్కర్‌ను రెండుసార్లు గెలవకుండా చేసింది కాంగ్రెస్సేనని.. ఆయనకు భారతరత్న కూడా ఇవ్వలేదని ప్రధాని ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా మందకృష్ణ ఒకే లక్ష్యం కోసం పోరాడుతున్నారని మోడీ చెప్పారు. కాశీ విశ్వనాథుడి ఆశీర్వాదంతోనే తాను ప్రధానిగా మీ ముందు వున్నానని ఆయన పేర్కొన్నారు. బీజేపీ మాత్రమే అణగారిన వర్గాలకు అండగా నిలిచిందన్నారు ప్రధాని నరేంద్ర మోడీ.

బీఆర్ఎస్ నేతల బంధువుల స్కీమ్‌గానే దళితబంధు మారిందని.. పదేళ్లుగా ఇక్కడి ప్రభుత్వం మాదిగల్ని మోసం చేసిందని మోడీ దుయ్యబట్టారు. బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ చరిత్ర కూడా బీసీలు, అణగారిణ వర్గాలకు వ్యతిరేకమని.. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారని ప్రధాని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని చెప్పి, ఆ హామీ నెరవేర్చలేదన్నారు. బీజేపీ ప్రభుత్వ తొలి లక్ష్యం పేదరిక నిర్మూలన ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. ఆదివాసీ మహిళ అయిన ద్రౌపది ముర్మును ఓడించేందుకు కూడా కాంగ్రెస్ ప్రయత్నించిందని ఆయన ఎద్దేవా చేశారు. బలిదానాలు చేసిన వారిని కాదని.. కేసీఆర్ మొదట తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ధన్యవాదాలు చెప్పారని ప్రధాని మోడీ చురకలంటించారు. ఇండియా కూటమి నేత నితీశ్ కుమార్.. పాశ్వాన్, మాంఝీలను అవమానించారని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రపతిగా దళితుడైన రామ్‌నాథ్ కోవింద్‌ను ఓడించేందుకు కాంగ్రెస్ ఎంతో ప్రయత్నించిందని ప్రధాని ఆరోపించారు. దళితుడిని సీఎం చేస్తానని చెప్పి కేసీఆర్ మోసం చేశారని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. గుర్రం జాషువా తన కష్టాలను కాశీ విశ్వనాథుడికి విన్నవించుకున్నారని.. పండుగ సమయంలో మనకు కావాల్సిన వాళ్ల మధ్య వుంటే.. ఆనందం రెట్టింపు అవుతుందని ప్రధాని చెప్పారు. ఇన్నాళ్లు రాజకీయ పార్టీలు వాగ్దానాలు చేసి, మాట తప్పినందుకు క్షమించమని అడుగుతున్నానని మోడీ వ్యాఖ్యానించారు. పదేళ్లుగా ఇక్కడి ప్రభుత్వం మాదిగల్ని మోసం చేసిందని ఆయన ఆరోపించారు. దళితబంధు వల్ల ఎంతమందికి లాభం జరిగిందని ప్రధాని ప్రశ్నించారు. ఆప్‌తో కలిసి బీఆర్ఎస్... లిక్కర్ స్కామ్ చేసిందని మోడీ ఆరోపించారు. పేదవారికి ఉచిత రేషన్‌ను మరో పదేళ్లు కొనసాగిస్తామన్నారు. పదేళ్ల కింద ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వ.. ఇక్కడి ప్రజల ఆకాంక్షాలను నెరవేర్చలేదని ఆయన దుయ్యబట్టారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ ఒకవైపు.. బీజేపీ రెండోవైపు వుందని మోడీ పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక అనేక ప్రభుత్వాలు వచ్చాయని.. అవకాశవాద రాజకీయాలతో ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఆయన హెచ్చరించారు. ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల పేరుతో అవినీతికి పాల్పడ్డారని.. అభివృద్ధిలో భాగస్వాములు కారు కానీ.. స్కామ్‌ల్లో మాత్రం వీళ్లంతా కలిసిపోతారని మోడీ చురకలంటించారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ రెండూ ఒకటేనని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్‌తో ఎంత జాగ్రత్తా వుంటారో.. కాంగ్రెస్‌తోనూ అంతే జాగ్రత్తగా వుండాలని మోడీ సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిక్లరేషన్ సరైనది కాదు

**చిక్కుల కిరణ్ ఏబీవీపీ నాయకులు**



**సైదాపూర్, విశాల భారతి:** తెలంగాణ ఎన్నికల సందర్భంగా తెలంగాణ సమాజాన్ని విభజించే విధంగా కాంగ్రెస్ పార్టీ ఆలోచించడం చాలా శోచనీయం. మైనార్టీ డిక్లరేషన్ సరైనది కాదని ఏబీవీపీ జిల్లా నాయకులు చిక్కుల కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారా మైనార్టీ డిక్లరేషన్ లో ఈ విధమైన ప్రయత్నం చాలా స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. మైనార్టీ డిక్లరేషన్ లో మొదటి రెండు విషయాలలో మైనారిటీ సంక్షేమ బడ్జెట్, సబ్సిడీ రుణాల కోసం గతం కంటే అధికంగా కేటాయిస్తామని వాగ్దానం చేస్తున్నారు. అసలు మైనారిటీ అనే విషయాన్ని ఎవరు నిర్వచనం సరిగా చేయలేదు. ఈ మైనారిటీ అనేవారు మన రాజ్యాంగంలో బీసీ కోటాలో పొందుపరచబడి ఉన్నారు. వారికి బీసీ కోటా ద్వారా రావలసిన రిజర్వేషన్ సౌకర్యాలు వారు అనుభవిస్తున్నారు. మళ్లీ మళ్లీ మైనారిటీ పేరుతో ఈ విధమైన నిర్ణయం సమాజాన్ని విభజిస్తుంది. మైనార్టీలు కాని వాళ్లు కూడా రుణాలు తీసుకుంటున్నారు. వారికి కూడా సంక్షేమ ఫలాలు అందవలసిన బాధ్యత ఉంది. కాబట్టి ఇది చాలా తప్పుడు నిర్ణయం అని అన్నారు. ఇక మూడవ నిర్ణయంలో విద్యార్థులను మైనారిటీ మెజారిటీ పేరుతోటి పదవ తరగతి నుంచే వారి మనసుల్లో విభజన వాదాన్ని రేకెత్తించే విధంగా వీరి చర్యలు ఉన్నాయి. దేశ జనాభా 140 కోట్లు చేరుకున్న సందర్భంలో కేవలం వివాహం చేసుకున్నంత మాత్రాన వారికి లక్ష అరవై రూపాయలు ఇవ్వడం ఏదైతే ఉందో ఇది అత్యంత హాస్యాస్పదంగా ఉంది. ఎక్కువమంది పిల్లలను కనకుండా వారు కుటుంబ నియంత్రణను పాటిస్తే ఉత్సాహపరచడానికి ఇలాంటి నగదు ఇస్తే బాగుంటుంది. మిగతా సమాజంలో పేదవారు దీన్ని ఏ విధంగా తీసుకుంటారు. తర్వాత చిట్ట చివరిది లాస్ట్ బట్ నాట్ లిస్ట్ అని అన్నిటికంటే విడ్డూరమైన విషయం. ఈ దేశం సెక్యులరిజం పేరుతో కేవలం ఒక మతానికి సంబంధించిన ప్రార్థనా స్థలాలు మరియు ఆస్తుల మీద పెత్తనం సాగిస్తూ వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని ఇతర మతాలని సహించలేనటువంటి వారికి కూడా ఖర్చు చేయడం చాలా హాస్యాస్పదమైన విషయం. హిందూ దేవాలయాల మీద ప్రభుత్వ పెత్తనాన్ని తీసేయాలి లేదా అందరూ సమానం అనుకుంటే ఇతర మతస్తుల ఆస్తులని వారి ఆదాయ వ్యయాలను కూడా నిర్వహించే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలి. స్వాతంత్రానికి పూర్వం బ్రిటిష్ వారు ఈ సమాజాన్ని విభజించడం కోసం 1909లో మింటో మార్లే సంస్కరణలు పేరుతో మైనారిటీలకు ప్రత్యేక నియోజకవర్గాలు వారికి ప్రత్యేక వరాలు కల్పించి తద్వారా 1947లో దేశ విభజనకు కారణమయ్యారు. ఇప్పుడు ఈ కాంగ్రెస్ పార్టీ కూడా స్వాతంత్రానంతరం ఇలాంటి ఆలోచనల తోటి దేశ విచ్ఛిన్నకర శక్తులకు సహాయం చేస్తుందన్నారు.



## అవినీతి పాలనలో మునుగోడు దగా పడ్డది..

- క్లీన్ ఇమేజ్‌ఉన్న స్థానిక బిడ్డకు అవకాశం ఇవ్వండి
- రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా..
- మునుగోడు బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి

**మునుగోడు, విశాల భారతి:** బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, మునుగోడు ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అవినీతి పరుడని బీజేపీ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి ఆరోపించారు .శనివారం మునుగోడు మండలంలోని కల్వలపల్లి, పులిపలుపుల, బీరెల్లి గూడం, గంగోరి గూడెం, రత్తుపల్లి ,ఊకోండి, సింగారం, గూడపూర్, కొరటికల్ తోపాటు వివిధ గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ ప్రాంతంలో ఎక్కడ చూసినా సమస్యలు స్వాగతం పలుకుతున్నాయని, ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అండగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు. ఈ ప్రాంతాన్ని కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీఆర్ఎస్‌పార్టీలు పాలించాయని, వారి పాలనలో మునుగోడు వెనుకబడిందే తప్పా.. ముందుకు పోలేదన్నారు. బీజేపీతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే బీసీ ముఖ్యమంత్రి అవుతారని, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నాయని, ప్రజలకు అందుబాటులో ఉండే అవినీతి మచ్చలేని, క్లీన్‌ఇమేజ్ ఉన్న స్థానిక నాయకుడిని ఎన్నికల్లో ప్రజలు ఎన్నుకోవాలని ఆయన కోరారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ పార్టీని గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో సమస్యలపై తనకు అవగాహన ఉందని సమస్యల సాధన కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని చలమల్ల హామీ ఇచ్చారు. మునుగోడు ప్రాంత ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఓటమి చెందడం ఖాయమని ఆయన తెలిపారు. ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీజేపీలో చేరారు. వారికి కృష్ణారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ప్రచారంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు నాగం వర్షిత్ రెడ్డి, వేదాంతం గోపీనాథ్, దర్శనం వేణు, బొడిగ అశోక్, సురికి నరసింహ, గూడూరు వెంకటరెడ్డి, మాధగోని నరేందర్, నేరేడు మల్లేశ్, పగిళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

**మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

**మునుగోడు, విశాల భారతి:** త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీ మెజార్టీ సీట్లు గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు. శనివారం చౌటుప్పల్ మండలం జై కెసారం , నేలపట్ల, మసీదు గూడెంతో పాటు ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే గా అవకాశం ఇస్తే సంవత్సర కాలంలో మునుగోడులో ఎవరూ ఊహించనంత అభివృద్ధి చేశానని తెలిపారు. మళ్లీ ఈ ఎన్నికల్లో అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి , ఊసరవెల్లి రాజగోపాల్ రెడ్డి కి తన అభివృద్ధి, కాంట్రాక్టులు మాత్రమే అవసరమని, నాకు మాత్రం ప్రజలు, వారి సమస్యల పరిష్కారం కాంటాక్ట్ అవసరమని ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ప్రజలందరూ ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్న భరోసా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కల్లు గీత పారిశ్రామిక సహకార సంస్థ చైర్మన్, బీఆర్ఎస్‌నాయకుడు పల్లె రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తలసానికి తలకాయ లేదు.. కవితకు సోయి లేదు

- బీఆర్ఎస్‌పాలనలో ప్రజా సంక్షేమ శూన్యం
- కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్
- కాంగ్రెస్‌అధికారంలోకి రాగానే జనగాం జిల్లా పేరు మార్పు



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** "తలసానికి తలకాయ లేదు. కవితకు సోయి లేదు" అని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ విమర్శించారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. యాదవ కులస్తులు బర్లు కాచుకంటే, తలసాని కుమారులు రాజకీయాలు చేయాలా? అంటూ ప్రశ్నించారు. దొర చేతిలో బానిసగా మారి తలసాని తలతిక్కగా మాట్లాడుతున్నాడని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీల సంక్షేమం శూన్యం అన్నారు. తప్పుడు కూతలు కూస్తున్న తలసానిని సనత్ నగర్‌లో ఓడిస్తామని మధుయాష్కీ గౌడ్ శపథం చేశారు.

ఇక జాగృతి పేరిట కవిత అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించిందన్నారు. వీటిపై ఎంక్వైరీ చేయాల్సిన సంస్థలు నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనని ప్రజలంతా గమనిస్తున్నారని చెప్పారు. మరో 20 రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ఆ రెండు పార్టీలు పతనం ఖాయమన్నారు. మరోవైపు ప్రభుత్వ ఆస్తులపై బీఆర్ఎస్ ఎలా ప్రచారం చేస్తుంది? అని ప్రశ్నించారు. ప్రభుత్వ భవనాలపై బీఆర్ఎస్ వాల్ పోస్టర్లు వేస్తున్నారన్నారు. దీనిపై ఈసీ సుమోటోగా కేసు నమోదు చేయాలన్నారు. ఎల్బీనగర్ నగర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ కార్యకర్తలపై బెదిరింపులకు దిగుతున్నారన్నారు. వీటిని కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందన్నారు. పండుగ ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ప్రభుత్వ టీచర్లకు జీతాలు రాలేదన్నారు.

**సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా జనగామ..**

కాంగ్రెస్ పార్టీ పవర్‌లోకి రాగానే జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా మార్చుతామని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌తో ఆయా వర్గాల్లో సంక్షేమం వృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ఏర్పాటులో కీలక బాధ్యత వ్యవహరించింది బడుగు బలహీన వర్గాలే అని గుర్తు చేశారు. కానీ ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీలు అణిచివేయబడ్డారన్నారు. కాంగ్రెస్ పవర్‌లోకి రాగానే బీసీ సబ్ ప్లాన్ ద్వారా సంవత్సరానికి రూ. 20 వేల కోట్లను కాంగ్రెస్ ఖర్చు చేయబోతుందన్నారు. రాహుల్ గాంధీ కుల గణనకు మద్దతు తెలిపారని, మహిళా బిల్లులో రిజర్వేషన్లు ఉండాలని కూడా కోరారన్నారు. బలహీన వర్గాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామన్నారు.

అర్హులైన బీసీ విద్యార్థులకు రూ. 10 లక్షల వరకు లోన్లు ఇస్తామన్నారు. ప్రొ. జయశంకర్ బీసీ ఐక్యతా భవన్‌ల కోసం రూ. 50 కోట్లు ప్రత్యేకంగా ఖర్చు చేస్తామన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ గురుకులాలలు, నవోదయ పాఠశాలల సమంతరంగా ఉంటాయన్నారు. బీసీ కులాలకు వృత్తి బజార్ల ఏర్పాటుతో పాటు గీతా కార్మికుల మాదిరి ఇతర కులాలకూ 50 సంవత్సరాలకే పెన్షన్ అందజేస్తామన్నారు. ముదిరాజ్ కులస్థులను బీసీ డీ నుంచి బీసీ ఏ కు మార్చుతామన్నారు. ప్రతి గ్రామంలో గౌడ కులస్థులకు ఈత, తాటి వనాల పెంపకం కోసం 5 ఎకరాల భూమిని 90 శాతం సబ్సిడీ విధానంలో అందజేస్తామన్నారు.

## ఏ ఊర్లో చూసినా 'ధరణి' గోసలే..

- ఉన్నోళ్లకు లేనట్టుగా, లేనోళ్లకు ఉన్నట్టుగా..
- సర్వే నెంబర్లు మార్చి చూపించే మాయాజాలం
- – నియంత పాలనను బొందపెడ్తేనే దానికి అంతం
- వైఎస్ఆర్ టీపీ చీఫ్ షర్మిల ఫైర్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** కేసీఆర్ మానస పుత్రిక' ధరణి' తప్పుల తడకని ఆయన ఎన్నికల అఫిడవిట్ చూస్తేనే అర్థమైతుందని వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిలా విరుచుకుపడ్డారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. స్వయానా ముఖ్యమంత్రికి గుంట భూమి ఎక్కువొచ్చిందంటే ఇక సామాన్యుల సంగతి దేవుడెరుగన్నారు. ఉన్నోళ్లకు లేనట్టుగా, లేనోళ్లకు ఉన్నట్టుగా, సర్వే నెంబర్ల దాకా మార్చి చూపించే మాయాజాలమే ధరణి అని ఆమె వ్యాఖ్యానించారు . గోటితో పోయే దాన్ని గొడ్డలి దాకా తెచ్చినట్లు రాష్ట్రంలో ఏ ఊరు చూసినా ధరణి గోసలే అని అన్నారు. తహశీల్దార్ దగ్గర నుంచి కోర్టుల దాకా ధరణి బాధలే అని చెప్పుకొచ్చారు. రైతుల భూములను గుంజుకొని, కోర్టుల చుట్టూ తిప్పుతూ, ధరణే దైర్యం అని చెప్పడానికి దొరకు ఆయన బంది పోట్లకు సిగ్గుండాలే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ వివాదాల కోసం కాదు.. ముమ్మాటికి దొర భూ దోపిడీ కోసమే తెచ్చుకున్న పథకమని ఆరోపించారు. బంది పోట్ల ఆస్తుల్ని పెంచడానికి అమలు చేసిన పథకం అని అన్నారు. ధరణి తిప్పలు తప్పాలంటే దొర నియంత పాలనను బొంద పెట్టుడు ఒక్కటే మార్గమని అన్నారు . ఈ ఎన్నికల్ల కారుకు కర్రు కాల్చి వాత పెట్టుడు ఒక్కటే పరిష్కారమని ఆమె అన్నారు .

## శేరిలింగంపల్లి బిజెపి అభ్యర్థి రవికుమార్ యాదవ్ కి బీసీ ఐక్యవేదిక వేదిక మద్దతు



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి బిజెపి పార్టీ అభ్యర్థి మారబోయిన రవికుమార్ యాదవ్ కి శనివారం బిసి ఐక్యవేదిక నాయకులు భేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో మసీద్ బండ కొండాపూర్ కార్యాలయంలో కలిసి వారి మద్దతను తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి తమ పూర్తి మద్దతు మీకు ఉంటుందని మీ గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచందర్, రమేష్ కుమార్ యాదవ్, సురేష్,సదానంద యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సుధీర్‌రెడ్డి కన్నతల్లి లాంటి కాంగ్రెస్ మోసం చేసిండు

- ఎల్బీనగర్ కాంగ్రెస్‌అభ్యర్థి మధుయాష్కీ గౌడ్



**విశాల భారతి, ఎల్బీనగర్:** అభివృద్ధి కోసం పార్టీ మారుతున్నానని చెప్పి కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వదిలి.. తాను అభివృద్ధి చెందాడు కానీ ప్రజల సమస్యలను సుధీర్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం బీఎన్ రెడ్డి నగర్ లో.. 2023, నవంబర్ 11వ తేదీ శనివారం మధుయాష్కీ గౌడ్ పర్యటించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని కాలనీల వాసులను కోరారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లోపాభూయిష్టిక జీఓలతో సుధీర్ రెడ్డి జనాలను మోసం చేస్తూ.. తాను ఆర్థికంగా అభివృద్ధి చెందాడు తప్ప ఓట్లు వేసిన జనానికి ఎం చేయలేదు ఆరోపించారు. మంత్రి కెటిఆర్ తో కలిసి అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. 118జీఓ ఎక్కడ కూడా సమస్యను తీర్చలేదని అన్నారు. రాష్ట్రంలో కల్వకుంట్ల ఫ్యామిలీ, ఎల్బీనగర్ లో సుధీర్ రెడ్డి దోచుకుంటున్నారని అన్నారు. ఈ అవినీతి పాలన పోవాలంటే కాంగ్రెస్ కు ఓటేయ్యాలని మధయాష్కీ కోరారు.

## పాస్ పోర్ట్ పోయినది

**పేరు: దేవరపల్లి జగదీష్**
**పాస్ పోర్ట్ నెం. U1124428**
**సెల్ నెం. 9491242082**
**నాయొక్క పాస్ పోర్ట్ KPHB ఏరియాలో పోయింది. దయచేసి పాస్ పోర్ట్ దొరికినచే పై నెంబర్‌కి సంప్రదించగలరని మనవి**



## బిజెపిని గెలిపిస్తే పరిశ్రమలు తీసుకొస్తా

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మంజీరా నది పరివాహక ప్రాంతంలో రెండు పంటలు వరి పండేలా చర్యలు తీసుకుంటానని బిజెపి కాండిడేట్ సంగప్ప అన్నారు. శుక్రవారం నాగల్ గిద్ద మండలంలోని షాపూర్ మోర్గి, గొందే గావ్, దామర్ గిద్దా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజీరా పక్కనే ప్రవహిస్తున్న గ్రామాల్లో పేదరికం ఉండటం చాలా బాధ కలిగిస్తోందన్నారు. ఉచిత విద్య, వైద్యం తమ నినాదం అని చెప్పారు. వలసలు ఆపాలన్నది తన లక్ష్యమని, ఖచ్చితంగా పరిశ్రమలు తెచ్చి ఉపాధి కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు సోమారం ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపిక



**సైదాపూర్, విశాల భారతి:** రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు సోమారం ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని ఫిజికల్ డైరెక్టర్ ఉయ్యాల విష్ణువర్ధన్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 6న జరిగినటువంటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ 19 బాలుర విభాగంలో బాస్కెట్ బాల్ క్రీడలో సోమారం ఆదర్శ పాఠశాలకు కు చెందిన ఎస్ రాకేష్, డి నవదీప్ , సుంకే వంశీ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి మహబూబ్ నగర్ జిల్లా లో ఈ నెల 10 నుంచి 12 జరిగే బాస్కెట్ బాల్ పోటీలలో పాల్గొంటరన్నారు. విద్యార్థులను ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఫర్హానా, వైస్ ప్రిన్సిపాల్ మోయిజ్ పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.



## వివేక్ ను గెలిపించి అసెంబ్లీకి పంపాలి

**సుమన్ ను ఓడించి ఇంటికి పంపాలి**

**మందమర్రి టౌన్, విశాల భారతి:** చెన్నూర్ నియోజకవర్గ ప్రజలు రాబోయే ఎన్నికల్లో వివేక్ వెంకటస్వామిని భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని, బాల్క సుమన్ ను ఓడించి ఇంటికి పంపించాలని వివేక్ వెంకటస్వామి సతీమణి సరోజ పేర్కొన్నారు. శనివారం మందమర్రి పట్టణంలోని తొమ్మిదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి సతీమణి సరోజ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం తెచ్చింది, తెలంగాణ ను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాబోయే ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు ఓటు వేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, సొతుకు సుదర్శన్, నల్లాల క్రాంతి, బండి సదానందం, దుర్గం నరేష్, ఉపేందర్ గౌడ్, గుడ్ల రమేష్, సంతపురి రాజు, ముష్క శ్రీధర్, అర్జున్ మహంత్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో భారీగా చేరికలు

**నారాయణఖేడ్, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగారెడ్డి జిల్లా బిజెపి మైనార్టీ సెల్ అధ్యక్షులు మాజీ ఎంపిటిసి ముంతాజ్. నారాయణఖేడ్ పట్టణంలోని ముస్లిం సోదరులతో కలిసి పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సురేష్ షెట్కార్, నారాయణఖేడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీకి చెందిన మైనార్టీ సోదరులు ముంతాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. 200 మంది మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీలకు ఎల్లవేళలా అందుబాటులో ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాకేష్ షెట్కార్, మాజీ ఎంపీపీ సత్యనారాయణ, జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి, నారాయణఖేడ్ మున్సిపల్ కౌన్సిలర్లు దారం శంకర్, హనుమాన్లు, రాజేష్ చౌహాన్, సద్దాం, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివ రాథోడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తయార్, జ్ఞానేశ్వర్, అశోక్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మజర్, షఫీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్


# ఎర్రబెల్లికి 'దళిత బంధు' ఫియర్ ..!

- దళిత బంధు' అమలులో ప్రభుత్వం విఫలం
- బీఆర్ఎస్ అభ్యర్థులకు శాపంగా మారిన వైనం
- పాలకుర్తిలో ఎర్రబెల్లిపై దళితుల తిరుగుబాటు
- ఝాన్సీ యశస్వినిరెడ్డికి భేషరతుగా మద్దతు
- కాంగ్రెస్ లోకి పెద్ద ఎత్తున దళితుల చేరిక
- ఇక వార్ వన్ సైడే అంటున్న కాంగ్రెస్ శ్రేణులు



**పాలకుర్తి విశాల భారతి:** ఉమ్మడి రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా దళితులు, గిరిజనుల అభివృద్ధికి పెద్ద పీట వేసేది. ఏ పథకం తెచ్చినా వాటి ఫలాలు ముందుగా సమాజంలో అత్యంత వెనుకబాటుకు గురైన దళితులు, గిరిజనులకే దక్కేవి. అయితే ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల జాబితాలో ఎప్పుడూ అగ్రస్థానంలో ఉండే దళితులు కేసీఆర్ ప్రభుత్వంలో మాత్రం తీవ్ర వివక్షకు గురయ్యారు. సొంత రాష్ట్రం వస్తే తమ బతుకులు బాగుపడతాయనుకున్న దళితులకు కేసీఆర్ ప్రభుత్వంలో తీవ్ర నిరాశే మిగిలింది. సమాజంలో అత్యంత వెనుకబాటుకు గురైన వర్గాలకే ప్రభుత్వ ఫలాలు ముందు దక్కాలి (పూరెస్ట్ ఆఫ్ ది పూర్ షుడ్ బి బెనిఫిటెడ్ ఫస్ట్) అన్న మౌలిక సూత్రాన్ని కేసీఆర్ తుంగలో తొక్కారు. ఎన్నికల్లో గెలవడమే పరమావధిగా పలు పథకాలను ప్రవేశపెడుతూ దళితులకు తీరని అన్యాయం చేశారు. అధికారంలోకి వచ్చాక ఏడున్నరేళ్లపాటు దళితుల అభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోని కేసీఆర్..2021లో జరిగిన హుజూరాబాద్ ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా దళితుల ఓట్ల కోసం 'దళిత బంధు' పథకాన్ని హడావిడిగా తీసుకొచ్చారు. అప్పటి నుంచి దళిత బంధు పేరు చెప్పి దళితులను రెండేళ్లపాటు ఆశలపల్లకిలో ఊరేగించిన కేసీఆర్.. ఇప్పుడు ఎన్నికలు రావడంతో కొత్త రాగం ఎత్తుకున్నారు. మూడోసారి తమ పార్టీ అధికారంలోకి వస్తే దళిత బంధును 100 శాతం పూర్తి చేస్తామంటూ ప్రకటించారు. ఇక ఈసారి కూడా గెలిచేది తమ పార్టీయేనని, ప్రభుత్వం ఏర్పడిన 6 నెలల్లోపే దళిత బంధును పూర్తిగా అమలు చేస్తామంటూ బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కేసీఆర్ కు వంతపాడుతున్నారు. అయితే ఇన్నేళ్లు అధికారంలో ఉండి దళిత బంధు పథకాన్ని పూర్తిస్థాయిలో అమలుచేయని వాళ్లు మళ్లీ గెలిస్తే ఎలా అమలు చేస్తారంటూ బీఆర్ఎస్ నేతలను దళితులు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతున్న బీఆర్ఎస్ నేతలకు దళితుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ తొమ్మిదిన్నరేళ్లలో దళితుల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని మంత్రులు, ఎమ్మెల్యేలను నిలదీస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల పరిస్థితి ఇదేవిధంగా ఉండటంతో ఏం చేయాలో తోచక వాళ్లంతా తలలు పట్టుకుంటున్నారు. 'దళిత బంధు' తమ పాలిట శాపంగా మారిందంటూ బీఆర్ఎస్ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**'దళిత బంధు'పై పాలకుర్తిలో తీవ్ర అసంతృప్తి**

రాష్ట్రవ్యాప్తంగా దళిత బంధు అమలు విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దళితులు తమ గళాన్ని వినిపిస్తున్నారు. ఇక దళిత బంధుకు సంబంధించి అంతకు మించిన వ్యతిరేక పరిస్థితులు పాలకుర్తి నియోజకవర్గంలో కనిపిస్తున్నాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎక్కడికి వెళ్లినా దళిత బంధు ఎందుకు అమలు చేయలేదంటూ దళితులు నిలదీస్తున్నారు. ఎన్నికలప్పుడే దళితులు గుర్తుకు వస్తారా? మామూలు సందర్భాల్లో గుర్తుకు రారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక దళిత బంధు గురించి మంత్రి ఎర్రబెల్లి ఇటీవల ఫోన్ లో మాట్లాడిన ఓ ఆడియో క్లిప్ బయటకు రాగా.. ప్రస్తుతం దాని గురించి తీవ్రంగా చర్చించుకుంటున్నారు. ఈ విషయమై పక్కపార్టీలతో పాటు సొంత పార్టీలోని దళితులూ ఎర్రబెల్లి దయాకర్ రావుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గత మూడు పర్యాయాలు దయాకర్ రావును తమ భుజాల మీద ఎత్తుకొని గెలిపిస్తే తమ గురించి అంత దారుణంగా మాట్లాడుతారా అంటూ వారు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. తమను ఎన్నికల్లో పావులుగా వాడుకుంటున్నారంటూ వాపోతున్నారు. తమ పట్ల తీవ్రమైన చులకన భావంతో ఉన్న ఎర్రబెల్లికి ఈసారి ఎట్టిపరిస్థితుల్లో సపోర్టు చేసేదిలేదంటూ తెగేసి చెబుతున్నారు. దళితులంటే ఎర్రబెల్లికి **ఎందుకంత చిన్నచూపు?**

చెబుతున్నదొకటి, చేస్తున్నది మరొకటి అన్న చందంగా ఉంది దళిత బంధుపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యవహార శైలి. దళిత బంధు అమలు గురించి అధికారులతో ఆయన మాట్లాడిన ఆడియో ఒకటి ఇటీవల బయటకు వచ్చింది. ఆ ఆడియోలో దళిత బంధు అందిరికీ ఇవ్వక్కర్లేదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ చెప్పడం తీవ్ర దుమారం రేపింది. ఇందుకు సంబంధించిన ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దళిత బంధు పథకం యునానిమస్ గా ఏ ఇబ్బంది లేని వాళ్లకే కేటాయించాలంటూ మంత్రి ఆ ఆడియోలో సూచించారు. అలా కానిపక్షంలో దరఖాస్తులు తీసుకొని రెండో విడతలో ఇస్తామని సర్ది చెప్పండి అంటూ మంత్రి సూచించారు. ఈ లోపు ఎన్నికల కోడ్ వస్తుందని, వాళ్లలో వాళ్లే తన్నుకు చస్తారంటూ మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మంత్రి ఎర్రబెల్లిపై దళితుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దళితులంటే ఎందుకంత చిన్నచూపు అంటూ పలు పార్టీలు, దళిత సంఘాల నాయకులు ఎర్రబెల్లిని ప్రశ్నించారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్న ఎర్రబెల్లి దయాకర్ రావును ఆ ఆడియో క్లిప్ పై స్పందించాలంటూ దళితులు నిలదీస్తున్నారు.

**హస్తం వైపు.. దళితుల చూపు**

కేసీఆర్ హయాంలో తమకు జరిగిన అన్యాయం ఓ వైపు.. దళిత బంధు గురించి తమను అవమానించేలా బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి చేసిన చులకన వ్యాఖ్యలు మరోవైపు పాలకుర్తి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ దళితులను తీవ్ర అసంతృప్తికి గురిచేశాయి. 'కారు.. సారు.. సర్కారు' అన్న నినాదంతో బీఆర్ఎస్ విజయం కోసం నిత్యం పని చేసిన తమ పట్ల ఇంత దారుణంగా వ్యవహరిస్తారా అంటూ వారు మంత్రి ఎర్రబెల్లిపై తిరగబడుతున్నారు. కొత్త రాష్ట్రానికి దళితుడే మొదటి సీఎం, దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూం ఇండ్లు అంటూ కేసీఆర్ తమను ఘోరంగా మోసం చేశారని రగిలిపోతున్నారు. ఈ నేపథ్యంలో ఈసారి బీఆర్ఎస్ పార్టీకి, ఆ పార్టీ పాలకుర్తి అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావుకు తమ సత్తా ఏంటో చూపించడానికి దళితులు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలోనే పాలకుర్తి నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న హనుమాండ్ల ఝాన్సీ యశస్వినిరెడ్డికి భేషరత్ గా మద్దతు ప్రకటిస్తున్నారు. ఈ క్రమంలోనే నియోజకవర్గంలోని దళితులు కారు పార్టీని వీడి **హస్తం గూటికి చేరుకుంటున్నారు.**

ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇంఛార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఝాన్సీ యశస్వినిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరుతున్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఎస్సీ కార్పొరేషన్ లోన్లు, పేదలకు భూ పంపిణీ, విద్యార్థులకు స్కాలర్ షిప్పులు, ఆరోగ్యశ్రీ వంటి ఎన్నో పథకాలతో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల కోసం పని చేసిందని గుర్తు చేసుకుంటున్నారు. యశస్వినిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి ఎర్రబెల్లిని పాలకుర్తి నుంచి సాగనంపుతామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాగా నియోజకవర్గంలో దాదాపు 50 వేలకు పైగా (25 శాతం) దళితుల ఓట్లు ఉన్నాయి. మెజారిటీ దళితులు కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ప్రకటిస్తుండటంతో ఝాన్సీ యశస్వినిరెడ్డి విజయం నల్లేరు మీద నడకేనని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇక దళిత బంధు వల్ల తనకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుండటంతో ఏం చేయాలోపాలుపోలేని పరిస్థితుల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఉన్నట్లు ఆ పార్టీ వర్గాల్లో టాక్.



## నిరుద్యోగులకు కెసిఆర్ తీవ్ర అన్యాయం చేశాడు

- బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్

**సూర్యాపేట విశాలభారతి :** నిరుద్యోగులకు సీఎం కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశాడని బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాక్షర భారతి కోఆర్డినేటర్లు, కంటి వెలుగు ఆప్టోమ్స్ ఏర్పాటు చేసుకున్న సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానని చెప్పి మోసం చేసిందని అన్నారు.ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు, కాంట్రాక్టు ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తానని చెప్పి వాటి గురించి పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేధన వెలిబుచ్చారు.లక్ష ఉద్యోగాల నియామకాలు చేపడతామని నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు.సూర్యాపేట నియోజకవర్గం లోని ప్రజలతో వచ్చిన ఆదాయాన్ని సమకూర్చుకొని మంత్రి జగదీష్ రెడ్డి నాగారంలో 100 ఎకరాలు కొనుగోలు చేసుకున్నారని ఆరోపించారు.అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ వేలకోట్ల రూపాయలు సంపాదించుకున్న జగదీష్ రెడ్డి పేద ప్రజల అభివృద్ధి కోసం ఏమి చేయలేదని అన్నారు. ప్రజల కోసం ఏమైనా చేయాలనే అడిగితే అక్రమ కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులంతా ఏకమై బహుజన పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ ధరావత్ నిలాబాయి లింగ నాయక్, చాంద్ పాషా మిడతనపల్లి సురేష్, నకిరేకంటి వెంకట్, ఇట్టి మల్ల లక్ష్మయ్య, దాసరి శ్రీను, పేరుమల సునీత, భయ్యా లింగేశ్వర, బాలకోటి, కొమరయ్య, కృష్ణ, మధు, సరిత, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు పటిష్ఠమైన పోలీసు బందోబస్త

- సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే
- చేయవలసిన, చేయకూడని అంశాలపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం.



**సూర్యాపేట విశాలభారతి :** ఎన్నికల్లో పోలీసు బందోబస్తు నిర్వహణ యాక్షన్ ప్లాన్ పై శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే పోలీసు అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినారు.విధుల నిర్వహణలో పోలీసు సిబ్బంది చేయవలసిన, చేయకూడని విధివిధానాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి పలు అంశాలపై ఎస్పీ రాహుల్ హెగ్డే పలు సూచనలు చేసినారు. ఎన్నికలకు, ఓటర్లకు రక్షణ కల్పించడం, ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా పటిష్టంగా అమలు చేయడం పోలీసు ముఖ్య విధి అని అన్నారు. సిబ్బంది ఎన్నికల డ్యూటీ పై పూర్తి అవగాహన, రోల్ క్లారిటీ కలిగి ఉండాలి, ఒత్తిడి లేకుండా పని చేయాలని, ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యమైన ప్రతి అధికారితో సమన్వయంగా పని చేయాలని సూచించారు. పారామిలిటరీ సిబ్బందిని ప్రణాళిక బద్దంగా నిబంధనల మేరకు ఎన్నికల విధుల్లో నియమించాలని, ఎన్నికల అధికారి అనముతి లేని వారిని, గుర్తింపు లేని వారిని పోలింగ్ బూత్ లోకి అనుమతించవద్దని, ఎన్నికల ముందు రోజు నుండి స్థానికేతరులు గ్రామాల్లో సంచరించకుండా ముందస్తు నిఘా ఉంచాలని అన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చెక్ చేసుకోవాలని, స్ట్రాంగ్ రూంల నుండి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎం లను తరలించడం, వాటికి రక్షణ కల్పించడం, పోలింగ్ పూర్తయిన తర్వాత కౌంటింగ్ కేంద్రాలకు తరలించడం లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. స్ట్రాంగ్ రూం ల వద్ద పటిష్ఠమైన భద్రత ఉండాలని, ఇతరులకు అవకాశం ఇవ్వొద్దని, వివాదాలకు తావు లేకుండా పారదర్శకంగా పని చేయాలి అని సూచించారు. పోలీస్ స్టేషన్ స్థాయిలో సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని తెలిపినారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ పై పూర్తి నిఘా ఉంచాలని , అనుచిత ప్రవర్తన, అనుచిత పోస్ట్ లు పెట్టేవారిని గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు.జిల్లా కేంద్రంలో సోషల్ మీడియా మానిటరింగ్ సెల్, ఎలక్షన్ సెల్ ఏర్పాటు చేయడం జరిగినదని , ఈ సినిమా విభాగాల నుండి సోషల్ నేటవర్క్స్, సోషల్ మీడియా పూర్తి నిఘా ఉంటుంది అన్నారు. అన్ని పోలింగ్ మార్గాల్లో పటిష్ట బందోబస్తు ఉంటుంది, సంభందిత అధికారులతో సమన్వయంతో పని చేస్తూ ప్రతి పోలింగ్ బూత్ వద్ద పటిష్ఠమైన ఏర్పాటు చేసుకోవాలని, పోలింగ్ కేంద్రం నుండి 100 మీటర్ల లోపు ఓటర్ ను మాత్రమే అనుమతించాలని అన్నారు.100 మీటర్ల లోపు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని , బారికెడ్ లు ఏర్పాటు చేయాలని, పార్టీ జెండాలు, పాంప్లెట్స్, గుర్తులు ఉండవద్దు అని తెలిపినారు. అక్రమ మద్యం, నగదు రవాణా, ఇతర విలువైన వస్తువులు రవాణా బహుమతుల ప్రలోబాలు నిరోధించాలి అన్నారు. ఎలాంటి చిన్న అవాంఛనీయ ఘటనలకు అవకాశం ఇవ్వొద్దు అని కోరినారు. ట్రబుల్స్ మాంగర్స్ ను బైండోవర్ చేయాలని, పిర్యాదులు త్వరగా పరిశీలించి కేసులు నమోదు పారదర్శకంగా ఉండాలి అన్నారు. ఎన్నికల నియమావళి అములులో ఉన్నది పౌరులు బాధ్యతగా ఉండాలని , శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, ఎన్నికల నియమావళి ఉల్లంఘించి కేసులు తప్పవు అని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు, ఓటర్లు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి నాగేశ్వరరావు, డీఎస్పీ లు నాగభూషణం, ప్రకాష్, రవి, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేష్, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ మహేష్, జిల్లాలో ఉన్న సీఐ లు, ఐటీ కోర్, కమ్యునికేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్ నేత వేముల గోపినాథ్



**శాలిగౌరారం విశాలభారతి:** తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తెలంగాణ ఉద్యమకారుడు మందుల సామెల్ చేయి గుర్తుపై నియోజకవర్గ ప్రజలంతా నవంబర్ 30న ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నేత వేముల గోపీనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తుంగతుర్తి నియోజకవర్గంలో క్రియాశీలక పాత్ర పోషించడంతోపాటు ఉద్యమానికి దిక్సూచిగా నిలిచిన స్థానికుడు ప్రజలకు అందుబాటులో ఉండే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామెల్ ను కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఉద్యమకారుని గెలిపించుకునే విధంగా ప్రతి ఒక్కరు కంకణ బద్దులై పని చేయాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని 70 నుంచి 80 సీట్ల మధ్య కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని గోపీనాథ్ దీమా వ్యక్తం చేశారు.



## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

- బిఆర్ఎస్ నుంచి దామోదర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో100 మంది చేరిక
- సూర్యాపేట లో గెలుపు కాంగ్రెస్ పార్టీదే
- మాజీమంత్రి దామోదర్ రెడ్డి

**సూర్యాపేట విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని సూర్యాపేట నియోజకవర్గంలో ప్రజల ఆశీర్వాదం తో కాంగ్రెస్ అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తుందని మాజీ మంత్రి సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని 25వ వార్డ్ ఇంఛార్జీ కోడి శివ ఆధ్వర్యంలో శనివారం సుమారు 100మంది బిఆర్ఎస్ కార్యకర్తలు ఆపార్టీ ని వీడి దామోదర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ తల్లి, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కోట్లాది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన ఘనత ఆమెకే దక్కిందని అన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల దొరల పాలనలో ప్రజల విసుగు చెంది కాంగ్రెస్ పార్టీ ని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేస్తామని సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు హామి నిచ్చిందని పేర్కొన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు ఊసే లేకుండా కెసిఆర్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని దుయ్యబట్టారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, రెబల్ శ్రీను, నెల్లుట్ల స్వామి,కుందమల్ల శేఖర్, ఆలేటి మాణిక్యం తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, అన్నమయ్య రాము,సాయి నేత, ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుంటి సైదులు ముదిరాజ్, 25వ వార్డు అధ్యక్షులు నేతి సురేష్, సీనియర్ నేతలు సారగండ్ల సత్యనారాయణ, పెండ్యాల రమణనరసమ్మ, పత్తెపు సత్యనారయణ, మోర మల్సూర్, వార్డు యూత్ అధ్యక్షుడు గోండ్ర హరీష్, మేడబోయిన నాగరాజు, మోర శభరి, కనకుంట్ల నాగరాజు,గోండ్ర మల్లేష్, పఠాని సైదులు, ఉత్తెర్ల సాయి, గణేష్, చందనబోయిన వెంకటేష్, నక్క మణి,సారగండ్ల సాయి రోహిత్, బోయిన సాయి, కొండ నవీన్, నాగరాజు, మోర పద్మ , మోర అజయ్ చింతకాయల శ్రీను, పందుల డాంగే..విజయ్, నల్లమేకల చంద్రకళ, కోడి వెంకమ్మ, కోడి నరసమ్మ, కావేటి రమణ, నీల ఉప్పమ్మ, చింతకుంట మహేష్, సంపత్, వీరబాబు చేరినవారిలో ఉన్నారు.



## సీపీఎం అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపు

**సూర్యాపేట విశాలభారతి:** నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న హుజూర్ నగర్, కోదాడ సీపీఎం అభ్యర్థులైన మల్లు లక్ష్మీ, మట్టి పల్లి సైదులను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్థానికమల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయనమాట్లాడుతూకార్పొరేట్ రాజకీయాలు నడుపుతున్న బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీలుప్రజలకిచ్చినహామీలుఅమలు చేసే పార్టీలు కావని ,ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే చట్ట సభలల్లో సిపిఎం అభ్యర్థులను పంపించాలని ఆయన అన్నారు.డబ్బులతో ఓట్లను కొనుగోలు చేసే పార్టీలను నమ్మకుండా ప్రజా ఉద్యమాల సారధులు అయిన మల్లు లక్ష్మి, మట్టి పల్లి సైదులు ను గెలిపించాలని కోరారు.చట్టసభలో కమ్యూనిస్టులు ఉంటేనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు. శాసనసభలో కమ్యూనిస్టులు లేకపోవడం మూలంగా కార్మికుల, రైతుల, వ్యవసాయ కార్మికుల,మహిళల,ఉద్యోగ, నిరుద్యోగ యువతి,యువకుల, విద్యార్థుల, చేతి వృత్తిదారుల, దళిత,గిరిజన, మైనార్టీ ప్రజల సమస్యలు చర్చకు రావడం లేదన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కో లిశెట్టి యాదగిరి రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కోదాడ సిపిఎం అభ్యర్థి మట్టి పల్లి సైదులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, దండా వెంకటరెడ్డి, వేల్పుల వెంకన్న,జి ల్లపల్లి నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, పులుసు సత్యం, కొప్పుల రజితతదితరులు పాల్గొన్నారు.



## ప్రతి యాదవ కురుమలకు గొర్రెలు ఇప్పిస్తాం

- యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**పాలేరు విశాల భారతి:** డీడీలు కట్టించుకుని నమ్మకద్రోహం చేసిన కెసిఆర్ ను యాదవ కురుమలు గద్దె దించాలని, ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని , డీడీలు కట్టిన యాదవ కురుమలందరికి 90 రోజులలో గొర్రెలు ఇప్పిస్తామని, సమస్యలను అన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో కూసుమంచిలో నిర్వహించబడిన పాలేరు నియోజకవర్గం స్థాయి యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున దాదాపు 5000 మందికి పైగా యాదవ కురుమలు ఆటోలు ట్రాలీలలో తరలివచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి మల్లి బాబు యాదవ్ వారం రోజుల నుండి నియోజకవర్గంలో పర్యటించి యాదవ కురుమలనుకలిసి ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రాణం పోయినా మాట ఇస్తే కట్టుబడి ఉండే నమ్మకమైన యాదవ కురుమలు రాష్ట్రవ్యాప్తంగా 8135 సంఘాలుగా ఏర్పాటు చేసుకున్నారని, 354,791 మంది లబ్ధిదారులకుగాను 1,20,000 మందితో , ఖమ్మం జిల్లాలో దాదాపు 11,000 మంది లబ్ధిదారుల వద్ద డీడీలు కట్టించుకుని గొర్రెలు ఇస్తానని నమ్మకద్రోహంతో మోసం చేసిన కెసిఆర్ మోసం చేశాడని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని,చెప్పి ఇవ్వకుండా మోసం చేశాడని, తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగ ప్రకటనలు లేక నిరుద్యోగులు, గిట్టుబాటు ధర లేక కౌలు రైతులు, వ్యాపారస్తులు, చివరకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన కాంట్రాక్టర్లు సర్పంచులు కూడా, చేసిన పనులకు బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, సస్యశ్యామలంతో కళకళలాడే తెలంగాణను నిలువునా దోచుకుని, రాష్ట్రాన్ని అప్పుల మయంగా, అవినీతిమయంగా మార్చిన కేసిఆర్ ను తప్పక ఓడించాలని పిలుపునిచ్చారు. యాదవ కురుమలకు నియోజకవర్గం స్థాయిలో గొర్రెల మార్కెట్ యార్డు నిర్మించాలని, ఎన్సీడీసీ రుణాలు మాఫీ చేయాలని, గొర్రెలకు బదులు దళిత బంధులాగా అకౌంట్లో నగదు బదిలీ చేయాలని,, ఎన్ఎల్ఎం స్కీముకు బ్యాంకు తో సంబంధం లేకుండా నేరుగా రుణాలు ఇప్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇప్పించాలని మల్లి బాబు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, టీపీసీసీ మెంబర్ నాగ సీతారాములు పుచ్చకాయల వీరభద్రం, వెన్నపూసల సీతారాములు, ఎనికె జానకి రామయ్య, మూడు ముంతల గంగరాజు బమ్మిడి శ్రీనివాస్, దుబ్బాకుల పిచ్చయ్య, దుబాకుల వెంకటేశ్వరరావు, చెన్ను వెంకటరమణ పల్లెబోయిన శ్రీనివాస్, లోడిగ వెంకన్న, పద్ది ఆగమయ్య, దొడ్డి సాంబయ్య, మేకల సైదులు, గూదే భద్రయ్య మెండే వెంకటేష్ బారి వీరభద్రం బారి శ్రీను చిలకల సీతారాములు చిలకల భూషయ్య, తదితర యాదవ ప్రముఖులు మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి

బొల్లం కళ్యాణ్ యాదవ్

**కోదాడవిశాల భారతి:**కోదాడ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు బిఆర్ఎస్వి అధ్యక్షుడు పాషా అధ్యక్షతన మునగాల మండల యూత్ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, బీఆర్ఎస్ యువ నాయకులు బొల్లం కళ్యాణ్ యాదవ్ ముఖ్య అతిధులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందించిన అభివృద్ధి పథకాలను సంక్షేమ పథకాలను మేనిఫెస్టో ప్రతి గ్రామాన గడపగడపకి తిరిగి ప్రచారాన్ని నిర్వహించి ప్రతి ఒక్కరికి తెలంగాణ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని వివరించాలని అన్నారు. స్థానిక బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడుగు బలహీన వర్గాలకు చెందిన బొల్లం మల్లయ్య యాదవ్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకై తన జీవితాన్ని అంకితం చేసిన బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపుకి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో డిసెంబర్ 3 న 100 సీట్లు గెలిచి ఏర్పడేది కేసీఆర్ ప్రభుత్వం అని స్థానికంగా బొల్లం మల్లయ్య యాదవ్ అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల పార్టీ మాజీ అధ్యక్షులు ప్రదీప్, ఆయా గ్రామాల యూత్ నాయకులు పాల్గొన్నారు

## ముదిరాజులంతా ఏకమై కాంగ్రెస్ పార్టీని గెలిపించండి



**మునగాలవిశాల భారతి:**ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డిలో శనివారం రోజు జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముదిరాజులను బీసీ డీ నుండి బీసీ ఏ లోకి మార్చుతామని అనడం సంతోషకరమని బీసీ సంఘం మునగాల మండల అధ్యక్షుడు చింతకాయల నాగరాజు, మత్స్య సహకార సంఘం సొసైటీ చైర్మన్ పిట్టల శీను హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఎలక్షన్స్ లో ముదిరాజులంతా ఏకమై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం పట్టించుకోని ముదిరాజులను రేవంత్ రెడ్డి రిజర్వేషన్ మార్చుతామని అనటం సంతోషకరమైన విషయం అన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన వేముల విపుల్

**చిట్యాల విశాలభారతి:** చిట్యాల మండలం తాళ్ళ వెల్లంల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే వీరేశం తనయుడు వేముల విపుల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విపుల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా కృషి చేద్దామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో తాళ్ళవెల్లంల మాజీ గ్రామ సర్పంచ్ వడ్డేపల్లి శ్రీశైలం ,సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, చిట్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మి నర్సింహా, గ్రామ శాఖ అధ్యక్షులు చికిలమెట్ల సైదులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కాంగ్రెస్ కు మద్దతు

**సైదాపూర్, విశాల భారతి:**తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర పాలకుల అన్యాయాలకు ఎండగడుతూ పోలీసుల నిర్బంధాన్ని ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారులు ఏకమై కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం మండల అధ్యక్షులు వస్తాదుల సదానందం పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం కొద్దిమందికే తెలంగాణ ఫలాలు అందుతున్నాయని అందరూ కలలుగన్న బంగారు తెలంగాణ కలగానే మిగిలింది అని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా విడిచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నా తెలంగాణ ఉద్యమకారుల పరిస్థితి దారుణంగా ఉందని, ఎలాంటి ఆదరణకు నోచుకోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థి పొన్నం ప్రభాకర్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు గడ్డం స్వామి, ప్రధాన కార్యదర్శి గాదపాక కార్తీక్, నాయకులు శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## మరోసారి ఆశీర్వదించండి

- టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట విశాల భారతి:** రామన్నపేట మండలంలోని కుంకుడు పాముల, ఎన్నారం, కక్కిరేణి గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది గ్రామాలలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను వివరించి మరోసారి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రేపు జరగబోయే ఎన్నికల్లో 30 తేదీనాడు కారు గుర్తుపైన ఓటు వేసి మమ్ములను గెలిపించాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం ఆయా గ్రామాల సర్పంచులు బొక్క యాదిరెడ్డి మెట్టు మహేందర్ రెడ్డి పిట్టె కృష్ణారెడ్డి ముత్యాల సుజాత ఉపసర్పంచులు బిక్షం ముప్పిడి దయాకర్ ఎంపీటీసీలు దోమల సతీష్ వేమవరం సుధీర్ బాబు ఎండి అమీర్ గ్రామ శాఖ అధ్యక్షులు పులిగిల్ల పరమేష్ కొండూరు శంకర్ గుండు రమేష్ నాయకులు కడారి స్వామి బందెల రాములు బదుల రమేష్ బత్తుల వెంకన్న అంతటి రమేష్ గోగు సత్యనారాయణ పోతరాజు సాయి ఎం డి ఇనాయత్ సోమనబోయిన సుధాకర్ ముక్కామల దుర్గయ్య ఎస్. కె చాంద్ సాల్వేరు అశోక్ బొక్క పురుషోత్తం రెడ్డి సల్ల సత్య ప్రకాష్ జడ సంతోష్ వివిధ గ్రామాల కార్యకర్తలు అందరూ హాజరైనారు.



## బిజెపికీ ఒక్క అవకాశం ఇవ్వండి

**బాల్కొండ, విశాల భారతి:** రాష్ట్రంలో డబల్ ఇంజిన్ సర్కార్ వస్తే ప్రతీ ఒక్కరికి న్యాయం జరుగుతుందని బాల్కొండ బిజెపి అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా భీమ్‌గల్ మండలం జాగిర్యాల్, కుప్కాల్ గ్రామాలలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ కుప్కాల్ గ్రామంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి అనుచరులు బిజెపి పార్టీకి చెందిన యువకులను బెదిరింపులకు గురి చేసారన్నారు. వారిని బెదిరింపులకు గురిచేసిన బిజెపి యువకులు బయపడ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలిస్తే పార్టీ మారమని గ్యారంటీ ఇస్తారా అని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాలు రూపుమాపాలంటే బాల్కొండలో తప్పకుండా బిజెపిని గెలిపించాలని కోరారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి ప్రతి పనిలో 30% కమీషన్ తీసుకున్నాడని విమర్శించారు. బాల్కొండలో బిజెపిని గెలిపిస్తే అర్హులందరికీ ఇండ్లు,పెన్షన్లు,రేషన్ కార్డులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోలో కొత్తగా 400కే సిలిండర్ ఇస్తామని చెప్తున్నారని, ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు ఇయ్యంది మళ్ళీ గెలుస్తే ఇస్తామనడం పెద్ద భూటకమని, కేసిఆర్ అసమర్ధ పాలనకు నిదర్శనమని విమర్శించారు. అనంతరం ముప్కాల్ మండలం నల్లూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అక్కపత్రి గంగారాం,బీసీ నాయకులు కిషన్ బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్న మోహన్, జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ములిగే మహిపాల్,అధికార ప్రతినిధి ర్యాడ రవీందర్, గంగస్వామి, సంజీవ్,రాజు ,అరుణ్ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు ఓటేస్తే పదవులు బీఆర్ఎస్ కు వేస్తే సంక్షేమ పథకాలు

- భీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒరిగిందేమీ లేదు
- ఎవరికి వేసిన ఓటు ఏం తెచ్చిందో ప్రజల ఆలోచించాలి
- కులాలు మతాల పేరు మీద దొంగలంతా ఏకమవుతున్నారు
- నాకంటూ శత్రువులు ఎవరూ లేరు
- ప్రజల శత్రువులే నా శత్రువులు
- నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించే బాధ్యత నాదే
- పట్టణాలకు దీటుగా గ్రామాల అభివృద్ధి
- చెప్పిన మాట పైన నిలబడే నాయకుడు కేసీఆర్
- ప్రచార హోరు..బీఆర్ఎస్ జోరు
- మంత్రి ప్రచారం .. సూర్యాపేట లో దూసుకెళ్తున్న కారు..
- గ్రామ గ్రామాన మంగళ హరతులతో అపూర్వ స్వాగతం



**సూర్యాపేట విశాలభారతి :** కాంగ్రెస్ కు ఓటేస్తే ఆ నాయకులకు వచ్చేది పదవులు మాత్రమే అయితే... భీఆర్ఎస్ కు వేసే ఓటు తో ప్రజలకు సంక్షేమ పథకాలు వస్తాయి అని సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి , రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట నియోజకవర్గం లోని పెన్ పహాడ్ మండలం అనంతారం, అన్నారం , అన్నారం బ్రిడ్జి, నారాయణగూడెం, నాగుల పహాడ్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. ప్రచారం సందర్భంగా గ్రామాలలోకి వెళ్ళిన అభివృద్ధి ప్రదాత కు యువకులు బైక్ ర్యాలీ లతో స్వాగతం పలుకగా, మహిళలు మంగళ హరతులతో ఆత్మీయ ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు ప్రజల భవిష్యత్తును మార్చే ఎన్నికలు అన్నారు. రాష్ట్రాన్ని దశాబ్దాలు గా పాలించిన కాంగ్రెస్ పాలనలో ఒరిగిందేమీ లేదన్నారు.ఎవరికి వేసిన ఓటు ఏం తెచ్చిందో ప్రజల ఆలోచించాలి అన్నారు.కులాలు మతాల పేరు మీద దొంగలంతా ఏకమవుతున్నారని అన్న మంత్రి,నాకంటూ శత్రువులు ఎవరూ లేరుప్రజల ఆస్తులు, భూములను దోచుకుంటున్న వారి శత్రువులే నా శత్రువులు అన్నారు.నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించే బాధ్యత నాదే అన్నారు.రైతుబంధు రైతు బీమా 24 గంటల కరెంటు, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు ప్రపంచంలో ఎక్కడా లేవన్నారు.పట్టణాలకు దీటుగా గ్రామాల అభివృద్ధి లో దూసుకుపోతున్నాయని అన్నారు. గత పాలన లో లక్ష రూపాయిలు కూడా అభివృద్ధి , సంక్షేమం కోసం వచ్చేవి కావన్న మంత్రి ,ఒక్కో గ్రామానికి అభివృద్ధి సంక్షేమకోసం కోట్లాది రూపాయల నిధులు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం భీఆర్ఎస్ అన్నారు.గత పాలకుల హయంలో అన్ని ఉండి ఆగం అయిపోయినాం అన్నారు.కాంగ్రెస్ ఓటేస్తే కరెంటు కష్టాలు రావడం ఖాయం అన్న మంత్రి, కర్ణాటక పరిస్థితులే ఇక్కడా పునరావృతం అవుతాయి అన్నారు. కాంగ్రెస్ బిజెపి పాలిత కర్ణాటక మహారాష్ట్ర గుజరాత్లో ఇచ్చే కరెంట్ 3 నుండి 6 గంటలే అన్నారు. మూసి సాగర్ ఆయకట్టు కింద వరుసగా 18 పంటలకు సాగు నీరు ఇచ్చిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ ది అన్నారు. గతం లో ఏడు ఏళ్లు ఇక్కడి రైతులకు అన్యాయం చేసి మన నీటిని ఆంధ్ర కు తీసుకుపోతుంటే, పదవులకోసం ఆంధ్ర పాలకులకు అడుగులకు మడుగులఒత్తి రైతులకు అన్యాయం చేసిన పాపం నల్లగొండ కాంగ్రెస్ నాయకులది అన్నారు. నల్లగొండ కాంగ్రెస్ నాయకుల చేతగాని తనం వల్లే వరుసగా ఏడు ఏళ్లు ఎడమకాలువ ఎండిపోయింది అన్నారు. వరుసగా 18 పంటలకు సాగు నీరు రావడం తో ఆంధ్రాలో ఎకరం అమ్ముకొని తెలంగాణలో 10 ఎకరాలు కొనే రోజులు పోయి, తెలంగాణలో ఎకరం అమ్ముకొని ఆంధ్రలో 100 ఎకరాలు కొనే రోజులు వచ్చాయని అన్నారు. ఆ రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబే ఈ వ్యాఖ్యలుచేశారని గుర్తు చేశారు.కళ్ళముందే మూసి నీరు లీకు అవుతున్నా పట్టించుకోని పాపం గత పాలకులదే అన్నారు. మూసీ ప్రాజెక్టు శిధిలావస్థకు చేరుకుని నీరు వృదా గా పోతున్న పట్టించుకునే పాపాన పోలేదన్నారు..2014 లో తాను గెలిచాకనే మూసీ గేట్లను ఆధునికరించి వరుసగా 18 పంటలకు నీరు ఇచ్చి, 30 వేల ఎకరాలను సస్యశ్యామలం చేశామని తెలిపారు.

చెప్పిన మాట పైన నిలబడే నాయకుడు కేసీఆర్ అన్న మంత్రి, గత రెండు మ్యానిఫెస్టోలను అక్షరక్షరం అమలు చేశారని అన్నారు. మరోసారి గెలిపిస్తే, తెల్ల రేషన్ కార్డ్ ఉన్న 93 లక్షల కుటుంబాలకు ఐదు లక్షల బీమా సదుపాయం, అన్నపూర్ణ పథకం కింద అందరికీ సన్న బియ్యం, దశలవారీగా ఆసరా పెన్షన్ 5 వేల 16 లు, దివ్యాంగులకు 6వేలు, రైతుబంధు 16,000, అగ్రవర్ణ పేదలకు ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున గురుకులాల నిర్మాణం, కెసిఆర్ ఆరోగ్య రక్ష కింద ఆరోగ్య బీమా పరిమితిని 15లక్షల పెంపు, అర్హులైన పేద కుటుంబాల మహిళలకు సౌభాగ్య లక్ష్మి కింద నెలకు 3000 రూపాయలు, మహిళా సమాఖ్య సొంత భవనాలు, కుల మతాలకు అతీతంగా ఇల్లులేని ప్రతి ఒక్కరికి పక్కా గృహాలు నిర్మిస్తామని తెలిపారు. మంత్రి ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ బిజెపి లకు చెందిన వందలాదిమంది నేతలు కార్యకర్తలు, భీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికీ గులాబీ కండవాలతో మంత్రి జగదీష్ రెడ్డి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో పెన్పహాడ్ ఎంపీపీ నెమ్మాది బిక్షం, ఒంటెద్దు నర్సింహారెడ్డి, త దితరులు పాల్గొన్నారు.



## మంత్రి వేముల సమక్షంలో బిఆర్ఎస్ లోకి పలువురి చేరికలు

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సీఎం కేసిఆర్ జనరంజక పాలనకు ఆకర్షితులై మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో భీమ్‌గల్ మండలం బెజ్జోరా, లింగాపూర్ వేల్పూర్ మండలం పచ్చల నడ్కుడ గ్రామం నుండి పలు యువజన సభ్యులు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి వేముల కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## యువత కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి హ్యాట్రిక్ సాధిద్దాం

- కొత్త పాత భేదం లేకుండా సమన్వయంతో గులాబీ సర్కారును బలపరుద్దాం
- ప్రతి యువతను ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాం

**శంకర్ పల్లీ, విశాల భారతి:**చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లీ రంగారెడ్డి జిల్లా శంకరల్లి మండల కేంద్రంలోని మనీ గార్డెన్ లో జరిగిన యువ సమ్మేళనంలో చేవెళ్ల నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎన్నికల ఇంచార్జీ పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పార్టీ పరంగా చెపట్టాల్సిన కార్యక్రమాలు, లీడర్లు, కార్యకర్తల మధ్య సమన్వయంపై ఖులంకషంగా చర్చించి సలహాలు సూచనలు చేసారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లో మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశంలో నియోజకవర్గంలో అద్భుత ప్రగతి సాదించుకున్నాం అన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలి. ప్రతి లబ్ధిదారులను ఓటు అడగండి ప్రతి ఒక్కరినీ సంప్రదించండి కేసీఆర్ ప్రవేశ పెట్టిన అంత గొప్ప పథకాలను కార్యకర్తలుగా మనం ప్రజల్లోకి తీసుకొని పోయి వివరించి ఓటు అభ్యర్థించాలి. సోషల్ మీడియా వేదికగా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి మనం గొప్పగా అభివృద్ధి చేసాం.. నిఖార్సుగా మనం చేసిన అభివృద్ధి చెప్పుకోవాలి. చేవెళ్ల BRS పార్టీ అభ్యర్థి యాదన్నను భారీ మెజార్టీ తో గెలిపించాలని యువతకు పిలుపునిచ్చారు.

**ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..**

కెసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత ముఖ్యంగా యువతదే అన్నారు. ఎన్నికల్లో సోషల్ మీడియా, యువజన విభాగాలు కీలక పాత్ర పోషించాలి. ప్రత్యర్థులు చేసే అసత్య ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా సమర్ధవంతంగా తిప్పి కొట్టాలి అని అన్నారు.



## బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**జిల్లా కన్వీనర్ ధనుంజయ నాయుడు**

**నేరేడుచర్ల విశాల భారతి:**బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నట్లు జిల్లా కన్వీనర్ ధనుంజయ నాయుడు తెలిపారు.శనివారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలో బీసీ సంక్షేమ సంఘం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ధనంజయ నాయుడు.నూతనంగా బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా కమ్మంపాటి కుమార్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి మధు వర్మ, జిల్లా సహాయ కార్యదర్శిగా అంబటి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా మడ్డి నరేష్, మండల కోశాధికారిగా వెన్నం సురేష్ నాయుడు,జనరల్ సెక్రటరీగా బొల్లం గోపి,చేనగాని విజయ్ కుమార్ లకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలంతా ఐక్యతతో కలసికట్టుగా ఒకే తాటిపై నిలబడినప్పుడు బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.గతంతో పోల్చుకుంటే బీసీలు ఎంతో ఐక్యత సాధించారని ఇది హర్షించదగ్గ పరిణామని మరింత వేగంగా వడివడిగా అడుగులు వేయాలని భవిష్యత్తులో బీసీలదే రాజ్యాధికారం కాబోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చింతల శ్రీకాంత్, బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షుడు చిలక రాజు శ్రీను,బీసీ నాయకులు రావుల సత్యం, సిరికొండ శివ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనుల పోడుభూముల కల నెరవేర్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే

**బాల్కొండ, విశాల భారతి:** మానాల గిరిజనుల పోడు భూముల కల నెరవేర్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అని రాష్ట్ర మంత్రి, బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని మానాల, మానాల గిరిజన తండా గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల్లో మంత్రికి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ మానాలను, మానాల గిరిజన తండాలను అభివృద్ధి పథంలో నిలిపిన ఘతన కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. మానాల పరిధిలో 16 గిరిజన తండాలుంటే అందులో 8 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చామని అన్నారు. దీంతో ఈ తండాల్లో మా తండాల్లో మా పాలన అనే గిరిజనుల కల తీరిందన్నారు. 8 పంచాయతీలు ఏర్పడటంతో 8 మంది సర్పంచులుగా, 8 మంది ఉప సర్పంచులుగా, 40 మంది వార్డు సభ్యులుగా ఎన్నికయ్యే అవకాశం గిరిజనులకు లభించిందన్నారు. వారికి కావాల్సిన అభివృద్ధి పనులను అడిగి తీసుకునే హక్కు వచ్చిందన్నారు. రాష్ట్రంలో 2200 ఎకరాల పోడు పట్టాలు వచ్చిన ఏకైక గ్రామం మానాల, మానాల తండాలు అని చెప్పారు. మానాల మరిమడ్ల కు బీటీ రోడ్డు



వేయాలని అరవై సంవత్సరాలు గిరిజనులు కోరుతూ వస్తుంటే కాంగ్రెస్, బీజేపీ,టీడీపీలు హామీలిచ్చి ఓట్లు వేయించుకున్నాయే గానీ రోడ్డు వేయలేదన్నారు. ఇతర పార్టీలు వచ్చి చెప్పే మాయమాటలు నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మానాల, అన్ని తండా గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గిరిజన సోదరులు, సోదేరిమణులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల ఆకాంక్షను తెలియజేస్తూ విశ్వరూప మహాసభ

**నేరేడుచర్ల విశాల భారతి :** అణగారిన వర్గాల ఆకాంక్షను తెలియజేస్తూ విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి పట్టణ కేంద్రం నుండి బయలుదేరిన మాదిగ ఉద్యోగ సంఘం నాయకులు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ నుండి నేడు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి బయలుదేరిన పట్టణ మాదిగ ఉద్యోగసంఘ నాయకులు మాట్లాడుతూ గత 29 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణకై అలుపెరుగని పోరాటం చేస్తూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ నేడు భారత ప్రధాని నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యే విశ్వరూప మహాసభ అణగారిన వర్గాల ఆకాంక్షను తెలియజేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగసంఘ నాయకులు బట్టు మధు, బచ్చలకూరి సుందరరావు, మచ్చ రఘు, మచ్చ ప్రవీణ్,ఎమ్మార్పీఎస్ నాయకులు అమరారపు భరత్ తదితరులు సభకు తరలి వెళ్ళారు.

# కంకి కొడవలికి ఏమైంది
# ఎర్ర జెండా ఉద్యమాలు ఎటుబాయే

- కమ్యూనిజమా నీ జాడ ఎక్కడ. గులాబీ పులుముకున్న ఎరుపు
- భద్రాచలం రాజకీయాలు తారుమారు (అయ్యో) మయంలో ఓటర్లు.

**భద్రాచలంవిశాల భారతి:** తరతరాల చరిత గల ఎర్ర జెండా సిపిఐ కంకి కొడవలి కి భద్రాచలం పార్టీయే తానై నడిపించిన ముఖ్య నాయకులు మొత్తం పార్టీ ఫిరాయించడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది ఎర్రజెండా అంటే కష్టజీవుల పక్షాన నీతి నిజాయితీగా అవినీతి అక్రమాలదోపిడీ రహిత సమాజం కోసం నిరంతరం ప్రజల్లో మమేకమై అనేక ఉద్యమాల నేపథ్యమున్న కమ్యూనిస్టు అని చెప్పుకునే సిపిఐ కంకి కొడవలి గుర్తున్న ఎర్రజెండా పార్టీ భద్రాచలం డివిజన్లో ఎన్నో పోరాటాలకు శ్రీకారం చుట్టారు కానీ నేడు రాజకీయ విలువలను కాపాడే ఎర్రజెండా లో ఒకటైన కంకి కొడవలి సిపిఐ పార్టీ నాయకత్వం ఒక్కసారిగా బి ఆర్ ఎస్ పార్టీలో జాయిన్ అవ్వటం ఇటు ప్రజల్లోనూ ఎర్ర జెండాలలోనూ కలవరం మొదలైంది ఏంటి ఈ పరిణామములు అని రాజకీయ విశ్లేషకులు కూడా అంతు చిక్కని పరిస్థితులు నెలకొన్నాయి బూర్జువ పార్టీలు పార్టీ ఫిరాయింపులు సహజమే అని అనుకుంటున్న ప్రజల ఆలోచనలకు భిన్నంగా భద్రాచలం డివిజన్లో సిపిఐ నాయకత్వం వ్యవహరిస్తున్న శైలి ఎర్రజెండాల మీద విశ్వాసం కోల్పోతున్నారుబంధాలకు బంధుత్వాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా వర్గ పోరాటం నిర్వహిస్తున్న ఎర్రజెండా పార్టీలు కులాలకు మతాలకు ఆతిథ్యం ఇవ్వటం సమ సమాజ స్థాపన అనే వాదన బలహీన పడటం ఒకింత బాధాకరమైన అంశం రాజకీయ రొంపులో. కమ్యూనిస్టులు కూడా కొట్టుకుపోవడం బూర్జువ పార్టీల పంచన చేరటం కమ్యూనిస్టుల మీద ఉన్న విశ్వాసాన్ని కోల్పోయారు ఆనాటి కమ్యూనిస్టుల విధానాలు వారి ఆలోచనలు త్యాగాలు గాలికి వదిలేయటం బాధాకరంఆనాడు పార్టీలో జాయిన్ అయితే సంవత్సరం తర్వాత ప్రాథమిక సభ్యత్వం ఇచ్చేవారు శాఖలు ప్రజా సంఘా లో చురుగ్గా పనిచేస్తున్న కామ్రేడ్లను వారి పని విధానాన్ని బట్టి శక్తిని బట్టి పార్టీ మీద ఉన్న కమిట్మెంట్ను ఆధారంతో ఉన్నత పదవులకు ప్రమోట్ చేసేవారు కమ్యూనిస్టులో పనిచేయాలంటే అది గర్వంగా అనుకునేవారు ఆనాటి నాయకులు అవాంత్రాలు ఎన్ని ఎదురైనా ఒకటే మాటగా ఒకటే బాటగా ఇచ్చిన బాధ్యతను శిరస్సు నుంచి ఉద్యమాలకు ఊపిరి పోసే వాళ్ళు డబ్బుకు ఆర్భాటాలకు హంగులకు హడావులకు దూరంగా ఉండే నాయకత్వం ఆనాడు ఉండేది క్రమశిక్షణ కట్టుబాటు నిడారంభ్రత త్యాగాల పునాదులపై ఎర్రజెండా మరింతగా ఎరుపెక్కిది నేను కమ్యూనిస్టునని గర్వంగా చెప్పుకునేది ఉద్యమాలలో జైల్లో మరణించిన ఎందరో త్యాగదనులు ఉన్నారు ఉద్యమాలే ఊపిరిగా బతికిన ఆనాటి తరం. అంతరించిపోయింది వారి ఆశయాలను త్యాగాలను మర్చిపోయి నేడు ఎర్రజెండా పేరు చెప్పుకొని బూర్జ్వ రాజకీయాలకు అలవాటు పడి ఎర్ర జెండా విలువను దిగజారుస్తున్నారు ఇంతటి దారుణమైన పరిణామాలు నేడు చూడటం ఎర్రజెండాని అమ్ముకున్న అనేకమంది కామ్రేడ్లకు ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు ఏదేమైనా భద్రాచలం ప్రాంతం ఆనాడు ఎర్రజెండాలు ఉద్యమాలతో పోరెత్తించి ఈ ప్రాంత ప్రజలకు అండగా నిలబడ్డారు నేడు సిపిఐ ఎర్రజెండా నాయకత్వం బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవటం కామ్రేడ్లకు మాయని మచ్చగా మిగిలింది ఇది చరిత్ర తప్పిదంగా ఎన్నడూ లేని విధంగా ఈ మార్పు సరైనది కాదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



# ఆర్మూర్ లో "కారు" హల్ చల్

- ఎన్నికల ప్రచారంలో ముందంజ
- హ్యాట్రిక్ గెలుపు దిశగా దూసుకెళ్లుతున్న జీవన్ రెడ్డి

**ఆర్మూర్, విశాల భారతి:**ఆర్మూర్ నియోజకవర్గాన్ని అగ్రపథంలో నిలిపిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రత్యర్థులను చిత్తు చేస్తున్న ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఎత్తుగడలు, కేసీఆర్, కేటీఆర్ సభల సక్సెస్, కాంగ్రెస్, బీజేపీలలో నైరాశ్యం వెరసి బీఆర్ఎస్ పార్టీలో సరికొత్త జోష్ కనిపిస్తోంది. ఈనెల 3వ తేదీన ఆర్మూర్ లో జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు, 9వ తేదీన బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డి నామినేషన్ సందర్భంగా మంత్రి కేటీఆర్ పాల్గొన్న ర్యాలీకి నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు తండోపతండాలుగా తరలిరావడంతో పార్టీ శ్రేణుల్లో నూతనుత్తేజం కలిగించింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్ లోకి వలసలు విపరీతంగా పెరిగాయి. వివిధ ప్రజా, కుల సంఘాలు కూడా జీవన్ రెడ్డికి ఏకపక్షంగా మద్దతు ప్రకటిస్తూ తీర్మానాలు చేస్తున్నాయి. ఆర్మూర్ లో హల్ చల్ చేస్తున్న "కారు" జోరును అడ్డుకునే మార్గం కనిపించక ప్రత్యర్థులు డీలాపడిపోయారు. దీనికి ప్రజలు స్పందిస్తూ తమ గ్రామాలు గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందింది నిజమని, ఈ అభివృద్ధి పథకాలు తెచ్చింది జీవనన్న, ఇచ్చింది కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తుండడం బీఆర్ఎస్ శ్రేణులను మరింత ఉత్తేజపరుస్తోంది. జీవన్ రెడ్డితో పాటు ఆయన సతీమణి రజితారెడ్డి కూడా అవిశ్రాంతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ జీవన్ రెడ్డిని మళ్లీ గెలిపించాలని కోరుతున్నారు. కాగా అంకాపూర్ లోని జీవన్ రెడ్డి నివాసంలో ప్రతీ రోజు పార్టీలోకి చేరికల జాతర సాగుతోంది. హ్యాట్రిక్ విజయం దిశగా దూసుకుపోతున్న ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున క్రేజ్ రావడానికి వెనుక పదేళ్లుగా ఆయన పడుతున్న శ్రమ ఉంది. అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ చౌరస్తాలను సుందరీకరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.



# బిజెపి పార్టీ అభ్యర్థిని గెలిపించండి

- నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా
- పలు గ్రామాలలో ప్రచారం చేపట్టిన బిజెపి అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి

**ఆర్మూర్, విశాల భారతి:**రానున్న ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆర్మూర్ బిజెపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి పలు గ్రామాలలో శనివారం ప్రచారం నిర్వహించారు. నందిపేట్ మండలం వెల్మాల్, కౌల్పుర్, బజార్ కొత్తూర్ గ్రామలలో ప్రచారం నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ప్రజలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. గత నాయకులు ఆర్మూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచలేరని విమర్శించారు. వెల్మల్ అంటే తనకు ప్రత్యేక అనుబంధం ఉంది అని తనతో పాటు గల్ఫ్ లో లేబర్ పని చేసిన వారు ఉన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి,సాయి,మరాంపల్లి గంగాధర్,ప్రవీణ్,ఎంపీటీసీ రాజు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న
# ఖుదవండ్ పూర్ గ్రామస్తులు

**ఆర్మూర్ , విశాల భారతి:**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. పేదల పక్షాన ఉండేటటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. శనివారం ఆర్మూర్ పట్టణంలోని పివిఆర్ భవన్ లో నందిపేట మండలం ఖుద వంద్ పూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ మంగళవారం చిరంజీవి వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి పార్టీ కండువా చేసి పార్టీలోకి స్వాతించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, తుక్కన్న హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.




# మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

**ఆమనగల్లు, విశాల భారతి :**లయన్స్ క్లబ్ ఆఫ్ బాలాజీ నగర్ ఆధ్వర్యంలో మహిళలకు చేయూత నందించాలనే లక్ష్యంతో కుట్టు మిషన్లను అందజేస్తున్నట్లు ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ జి. చెన్న కిషన్ రెడ్డి అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు కృషి చేయాలని సూచించారు. హైదరాబాద్ బాలాజీ నగర్ రాఘవేందర్ రశ్మితా రెడ్డిల కుమారుడు సాయి నిక్షిత్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా మహిళలకు కుట్టు మిషన్లను అందజేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ జి. సుధా చెన్న కిషన్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, చేగూరి వెంకటేష్, రాజు, మహేష్, డాక్టర్ రమేష్, పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం:**
తెలంగాణ రాష్ట్రంలో మల్టిపుల్ 320 లోనే అత్యంత ప్ర



తిష్టాత్మకంగా తీసుకుని మిల్స్ అండ్ వీల్స్ ఉచిత అన్నదాన శిబిరం లయన్స్ క్లబ్ బాలాజీ నగర్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో సాయి దీక్షిత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ లయన్ జి చెన్న కిషన్ రెడ్డి నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని జోన్ చైర్మన్ శేఖర్ రెడ్డి ప్రారంభించారు. సుమారు 450 మంది అన్నదానం ఏర్పాటు చేసినట్లు క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, చేగూరు వెంకటేష్, మహేష్, డాక్టర్ రమేష్ రాజు పాల్గొన్నారు.



# పాలక పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులను నిలదీయండి

**పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్**

**మహబూబాబాద్ విశాల భారతి:** విద్యారంగాన్ని విస్మరించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న పాలక ప్రభుత్వాల అభ్యర్థులను అడుగడుగునా నిలదీయాలని ఎన్నికల్లో విద్యారంగాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో ఆయా పార్టీలు మేనిఫెస్టోలో చేయాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. గార్ల మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ... ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊతమిచ్చే నిర్ణయాలు తీసుకుంటున్నారని, రాష్ట్రంలో ప్రస్తుతం పేద బడుగు బలహీన వర్గాలకు విద్య అందరికీ సమానంగా అందే పరిస్థితి లేదని అందరికీ సమాన విద్యను అందిస్తూ విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యార్థులను యువతను మోసం చేసి మోసపూరిత హామీలతో ఎన్నికలకి వస్తున్నాం బిఆర్ఎస్ ను ఓడించాలని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 5000 కోట్లు పెండింగ్స్ స్కాలర్షిప్ లు ఉన్న విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నవాటి గురించి కనీసం పట్టించుకోవడం లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు అనిల్, బావ సింగ్, అశోక్, సతీష్, సాయి కిరణ్, రాజ్ కుమార్, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే
# 10 లక్షల ఆరోగ్య శ్రీ భీమ

**బాల్కొండ, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ భీమ కల్పిస్తామని బాల్కొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ తెలిపారు. బాల్కొండ నియోజకవర్గంలోని కొత్తపల్లి,వాడి, దోన్కల్,దర్మోర శెట్పల్లి గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఆయన ప్రజలనుదేశించి మాట్లాడుతూ మంత్రి ప్రశాంత్ రెడ్డి అవినీతి ధన దాహంతో ప్రజలను పట్టి పీడిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ గెలుపుతో బాల్కొండలో బానిస సంకెళ్ల నుండి విముక్తి లభిస్తుందని, మంత్రికి బాల్కొండ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు జమ చేస్తామని తెలిపారు. గృహ విద్యుత్ అవసరాలకు ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల విద్యుత్ అందిస్తామని తెలిపారు. రైతుకు పెట్టుబడి సాయం రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి సంవత్సరానికి 15వేలు అందిస్తామని, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేలు అందిస్తామని తెలిపారు. వృద్ధులకు వికలాంగులకు మహిళలకు పింఛను 4వేల రూపాయిలు, ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలం,ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయల సాయం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు అందిస్తామని ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని నమ్మి మోసపోయామని వందల కోట్ల రూపాయల అవినీతి మంత్రి ప్రశాంత్ రెడ్డి ఈ ప్రభుత్వం చేసిందని ఈ ప్రభుత్వాన్ని గద్దెదించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని బాల్కొండ ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# పిసిసి సభ్యులు నూకల రమేష్ కి జిల్లా పరిషత్ చైర్పర్సన్ పదవి ఇస్తామని హామీ

**మంచిర్యాల, విశాల భారతి:**విలేకరుల సమావేశంలో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి ఏఐసీసీ సభ్యులు మోహన్ జోషి , ఏఐసీసీ సభ్యులు స్ట్రాటజీ కమిటీ చైర్మన్ మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, మాజీ మంత్రి వర్యులు గడ్డం వినోద్ ఆధ్వర్యంలో పార్టీ కష్ట కాలంలో నియోజకవర్గంలో గడప గడపకు తిరుగుతూ.. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ డిజిటల్ మెంబర్ షిప్ రాష్ట్రంలో ఎస్సీ నియోజకవర్గల్లో 5 స్థానంలో నిలబెట్టిన వ్యక్తి, ఏఐసీసీ, పిసీసీ సూచనల మేరకు పార్టీ ఇచ్చిన అన్ని కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వరించిన చెన్నూర్ నియోజకవర్గ పిసిసి సభ్యులు నూకల రమేష్ కి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మంచిర్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవి ఇస్తామని సభాముఖంగా హామీ ఇవ్వడం జరిగింది.



# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో భారి చేరికలు

**బాల్కొండ, విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం మెండోర మండలం సావెల్ గ్రామ సర్పంచ్ నేనేల్ల లావణ్య లింగన్న శనివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు ఒడ్డెం నడ్పన్న, గొల్ల బక్కన్న, రత్నపురం సంటన్న తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కండువా కప్పి ముత్యాల సునీల్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి,సుమో రాజేశ్వర్, ఆరేపల్లి మురళి,ఆరెపల్లి గంగాధర్, లక్ష్మణ్,కోడిచర్ల సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో 100 మంది చేరిక:**
బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్, ఉప్లూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు 100 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిజెపిలోకి చేరికలు

**బాల్కొండ, విశాలభారతి:** ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు ఆకర్షితులై బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం మెండోరా గ్రామానికి చెందిన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, యువకులు బిజెపి అభ్యర్థి అన్నపూర్ణమ్మ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఏలేటి అన్నపూర్ణమ్మని భారీ మెజారిటీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్,అసెంబ్లీ కన్వీనర్ మల్కన్నగారి మోహన్,మండల అధ్యక్షుడు ములిగే మహిపాల్, వేణు, నాగార్జున్ రెడ్డి,లింబన్న, సుధాకర్, గంగాధర్,కంటమ్ శేఖర్,తక్కూరి సాయి రెడ్డి, వెంకటేష్, ఆదిత్య బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ గూటికి సిపిఐ నేత

**రావులపల్లి**

**భద్రాచలం విశాల భారతి:** రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న సీపీఐ నాయకులు రావులపల్లి రాంప్రసాద్. అకోజు సునిల్ కుమార్.తదితర సీపీఐ యువజన నాయకులు. తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరటం జరిగింది.

# పలువురికి నివాళులర్పించిన నేనావత్ నాయక్, దేవేందర్ నాయక్

**దేవరకొండ విశాలభారతి:** నేరేడుగొమ్ము మండలం పెద్దమునిగాల్ గ్రామ ఎంపీటీసీ కోతి యుగంధర్ రెడ్డి సతీమణి అనురాధామ్మ నిన్న రాత్రి మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, యంపీపి జాని యాదవ్ లతో కలిసి అనురాధ పార్థీవ దేహానికి పూలమాలు వేసే నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం దేవరకొండ పట్టణంలోని ప్రముఖ వ్యాపారస్తులు గందె పురుషోత్తం మాతృమూర్తి ప్రేమమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి



ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట పిఎసిఎస్ చైర్మన్ వెనుందర్ రెడ్డి, జాల నర్సింహ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమళ్ళ వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షుడు లోకశాని కృష్ణ, శ్రీధర్ రెడ్డి, శిరాజ్ ఖాన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ లు ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన వనిపాకల సర్పంచ్

**చిట్యాల విశాలభారతి:** చిట్యాల మండలం వనిపాకల గ్రామ సర్పంచ్ మేడి లింగమ్మ నరసింహ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీన రసింహ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభి వృద్ధి సాధ్యమని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గౌరవించు కోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక మెజార్టీతో గెలుస్తుందని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాటంవెంకటేశం, వెలిమినేడు సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, గ్రామశాఖ అధ్యక్షులు బద్దుల లింగస్వామి, మాజీ సర్పంచులు ఏళ్ల వెంకటరెడ్డి, కట్టగూరి మల్లేష్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.





# మందమర్రి మార్కెట్లో అగ్నిప్రమాదం

**మందమర్రి టౌన్, విశాల భారతి:** మందమర్రి మార్కెట్లో అగ్నిప్రమాదం సంభవించింది. శనివారం ఉదయం మందమర్రి మార్కెట్ ప్రాంతంలోని జివిఆర్ కాంప్లెక్స్ రెండవ అంతస్థులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగాయి. విద్యుత్ మీటర్ నుండి వచ్చిన మంటలు విద్యుత్ తీగలగుండా ఫర్నిచర్ కి అంటుకోగా మంటలు ఒక్కసారిగా ఎగిసి పడ్డాయి. మంటలను అదుపు చేసేందుకు స్థానికంగా ఉన్నతోటి వ్యాపారస్తులు, ప్రజలు వెంటనే స్పందించి మంటలను ఆర్పగా, తృటిలో పెను ప్రమాదం తప్పింది. షార్ట్ సర్క్యూట్ జరిగిన ప్రాంతం మొత్తం వ్యాపార సముదాయలతో నిండి ఉండటంతో చుట్టు పక్కల వ్యాపారులు ఊపిరి పీల్చుకున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వెంటనే మందమర్రి మండలంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వ్యాపారస్తులు, ప్రజలు కోరుకుంటున్నారు.

# చంద్రమోహన్ మృతి పట్ల తెల్లం సంతాపం

**భద్రాచలం విశాల భారతి:** ప్రముఖ సినీ నటుడు, తెలుగు వెండి తెర తొలితరం కథా నాయకుడు చంద్రమోహన్ మృతి పట్ల తెల్లం వెంకటరావు సంతాపం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్నమైన పాత్రలతో, విలక్షణమైన నటనతో, దశాబ్దాలుగా కోట్లాదిమంది ప్రేక్షకులను అలరించిన చంద్రమోహన్ మరణం, తెలుగు చిత్ర సీమకు తీరని లోటని తెల్లం వెంకటరావు విచారం వ్యక్తం చేశారు. వారి స్ఫూర్తితో ఎందరో నటీ నటులు ఉన్నత స్థాయికి ఎదిగారని, కళామతల్లి ముద్దుబిడ్డగా తెలుగుతో పాటు పలు భాషల్లో లక్షలాదిమంది అభిమానాన్ని చంద్రమోహన్ సొంతం చేసుకున్నారని తెల్లం వెంకటరావు తెలిపారు.



శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు తెల్లం వెంకటరావు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# బీఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ

- కాషాయ కండువా కప్పుకున్న సర్పంచ్, ఉప సర్పంచ్ లు
- కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయన్న భద్రాచలం అభ్యర్థి కుంజా ధర్మా

**భద్రాచలం విశాల భారతి:** భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు ఎదురు దెబ్బ తగులుతుంది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మీద ఉన్న వ్యతిరేకతతో శనివారం దుమ్ముగూడెం మండలంలోని కమలాపురం గ్రామ పంచాయితీ సర్పంచ్ కొమరం ప్రసాద్, ఉప సర్పంచ్ కొమరం జోగారావులు 10 మంది గ్రామస్తులతో కలిసి భద్రాచలంలోని బిజేపీ అభ్యర్థి కుంజా ధర్మా నివాసంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీర్తిశేషులు దివంగత కుంజా సత్యవతి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చవి చూశామన్నారు. ఆనాటి నుండి నేటి వరకు ఎక్కడి వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు చిట్ట చివరి ప్రాంత వాసులకు నేరుగా అందుతున్నాయన్నారు. కేంద్రం నుండి పంచాయితీలకు వచ్చిన నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం దారి మళ్లించి సర్పంచ్ లను అప్పుల పాలు చేసిందని వారు ఆరోపించారు. బిజేపి పార్టీతో భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, కుంజా ధర్మన్న నాయకత్వంలో మరోసారి ఈ నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయపడుతూ కాషాయ కండువా కప్పుకోవడం జరిగిందని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కుర్సం కొటేష్, కప్పి బిజేపి లోకి సాదరంగా ఆహ్వానించారు. బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ప్రచార కన్వీనర్ గా బొలిశెట్టి

**నియామక పత్రం అందజేసిన తాతా మధు**

**భద్రాచలం విశాల భారతి:** భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రచార కన్వీనర్ గా బొల్లిశెట్టి రంగారావుని నియమిస్తూ ఆ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు చేతుల మీదుగా బొల్లి శెట్టి రంగారావు నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా బొలిశెట్టి రంగారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడానికి కృషి చేస్తానని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం - ఎంపీ కోమటిరెడ్డి

- కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు
- ఎంపీ వెంకట్రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన నాయకులు



**నకిరేకల్ విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీ కోమటి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. చిట్యాల పట్టణానికి చెందిన 3, 12 వార్డులకు చెందిన బిఆర్ఎస్ నాయకులు మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి ఎంపీ వెంకటరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నకిరేకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కోసం సాయ శక్తులా కృషి చేయాలని సూచించారు. మున్సిపాలిటీ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని నకిరేకల్ నియోజకవర్గంలో వేముల వీరేశం ని అధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రేముడాల లింగస్వామి, సాగర్ల గోవర్ధన్, ఏళ్ల మల్లేశం, రేముడాల యాదయ్య, జడల ఎల్లయ్య, జడల మహేష్, తదితరులు పాల్గొన్నారుకాంగ్రెస్ పార్టీలో చేరిన వారు. శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు రేముడాల ఆనంద్, వల్లపు హరికృష్ణ, ఎంపాల సత్తయ్య, రేముడాల చిన్నగట్టయ్య ,బొక్కతట్ల శ్రీనివాస్, మెండే యాదయ్య, రేముడాల లింగయ్య, ముక్కాముల ఎల్లయ్య , జటంగి శ్రీనివాస్, మెండే శీను, రేముడాల కృష్ణ , కొత్తకొండ శంకర్, కోటగిరి రవి, తదితరులు చేరారు.

# బిజెపిని గెలిపిస్తే పరిశ్రమలు తీసుకొస్తా

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మంజీరా నది పరివాహక ప్రాంతంలో రెండు పంటలు వరి పండేలా చర్యలు తీసుకుంటానని బిజెపి కాండిడేట్ సంగప్ప అన్నారు. శుక్రవారం నాగల్ గిద్ద మండలంలోని షాపూర్ మోర్గి, గొందే గావ్, దామర్ గిద్దా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజీరా పక్కనే ప్రవహిస్తున్న గ్రామాల్లో పేదరికం ఉండటం చాలా బాధ కలిగిస్తోందన్నారు. ఉచిత విద్య, వైద్యం తమ నినాదం అని చెప్పారు. వలసలు ఆపాలన్నది తన లక్ష్యమని, ఖచ్చితంగా పరిశ్రమలు తెచ్చి ఉపాధి కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భద్రాద్రికి భవిష్యత్తు ఎర్రజెండానే

**వేకువ జామునే ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన కారం పుల్లయ్య**

**భద్రాచలం విశాల భారతి:** భద్రాచలం నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కొరకు అరాచకాలు దందాలు లేని ప్రశాంత భద్రగిరి నిర్మాణం కొరకు సుత్తి కొడవలి చుక్కపై ఓటు వేసి భద్రాద్రి భవిష్యత్తుకి ఎర్రజెండాను అండగా నిలపాలని సిపిఐ ఎం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య కోరారు. భద్రాచలం పట్టణంలో వేకువ జామునే ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన కారం పుల్లయ్య కాలేజీ గ్రౌండ్ లో వాకర్స్ ను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కారం పుల్లయ్య మాట్లాడుతూ సున్నం రాజయ్య కుంజా బుజ్జి పోరాటాల వారసత్వంతో రాజకీయాల వచ్చిన తనను ఎన్నికలలో గెలిపించాలని కోరారు. భద్రాచలాని వరద నుండి కాపాడేందుకు సిపిఐఎం దగ్గర నిర్దిష్ట ప్రణాళిక ఉందని రానున్న రోజుల్లో ప్రజలను ఐక్యం చేసి ముప్పు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. భద్రాచలం అభివృద్ధికి అడ్డుగా నిలుస్తున్న కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ఏజే రమేష్ పట్టణ కార్యదర్శి గద్దం స్వామి రమేష్ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి బండారు శరత్ బాబు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారేల్లి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

**తొర్రూరు విశాల భారతి:** విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సిద్ధార్థ హై స్కూల్ చైర్మన్ ముత్తినేని సోమేశ్వరరావు అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్లో పాఠశాల క్యాబినెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సోమేశ్వర రావు మాట్లాడుతూ. విద్యార్థి నాయకులుగా ఎన్నికైన వారు తోటి విద్యార్థులకు రోల్ మోడల్ గా నిలువాలని సూచించారు. విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని, సమస్యలపై స్పందిస్తూ ముందుకు సాగాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. నవసమాజ నిర్మాణంలో విద్యార్థులదే కీలకపాత్ర అని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో టపాకాయలు కాల్చి ముందస్తు దీపావళి సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ గెలిస్తే భద్రాచలం అభివృద్ధి

- ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు

**వాజేడు విశాలభారతి:** వాజేడు మండల కేంద్రంలో టేకులగూడెం గ్రామం నుండి ఈరోజు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు రోడ్ షో నిర్వహించారు ఓటర్లను ఉద్దేశించి ఈసారి ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు భద్రాచలం నియోజవర్గంలో వాజేడు మండలం ప్రాంతం ప్రజలు ఈసారి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించినట్లయితే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు టేకులగూడెం గ్రామం పంచాయతీ నుండి మొదలైన ఈ యాత్ర చంద్రుపట్ల కృష్ణాపురం పేరూరు అయ్యవారిపేట ధర్మవారం చింతూరు చెరుకూరు గ్రామ పంచాయతీ వరకు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ చర్ల మార్కెట్ కమిటీ బోదెబోయిన బుచ్చయ్య వాజేడు మండలం బిఆర్ఎస్ అధ్యక్షులు కృష్ణారెడ్డి మండల కార్యదర్శి సోమిరెడ్డి నరసింహారావు జడ్పిటిసి తల్లడి పుష్పలత సర్పంచులు మరియు ఎంపీటీసీలు బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సాధించిన ఎక్సలెంట్ విద్యార్థిని

**మణుగూరు విశాల భారతి:** మణుగూరు స్థానిక బొంబే కాలనీ ఎక్సలెంట్ స్కూల్ నందు యు.కే.జీ చదువుతున్న కే.జాన్విక అనే విద్యార్థిని ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ (2023) నందు చోటు సంపాదించుకుంది. ఎలిమెంట్స్ ఆఫ్ దీ పీరియాడిక్ టేబుల్ విభాగంలో ఈ ఘనత సాధించింది. నాలుగు నిమిషాల వ్యవధిలో 118 పీరియాడిక్ ఎలిమెంట్స్ చెప్పడం మరియు బ్లాక్ బోర్డ్ పై రాయడం ద్వారా ఈ రికార్డు సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కే.జాన్విక ను అభినందించారు. ఇంత చిన్న వయసులోనే ఇంతటి ఘనత సాధించినందుకు చాలా గర్వపడుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఎం.డీ ఖాదర్, యూసఫ్, జే.ఎం ఖాన్, భాను ఖాన్ మరియు గబ్బర్ పాల్గొన్నారు విద్యార్థిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# యశస్వినిని గెలుపుకు కృషి చేయాలి

**పెదగాని కళావతి సోమయ్య దంపతులు**

**తొర్రూరువిశాల భారతి:** పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిని గెలిపించేంతవరకు విశ్రమించబోమని తొర్రూరు మాజీ సర్పంచ్ లు పెదగాని సోమయ్య, పెదగాని కళావతి దంపతులు స్పష్టం చేశారు. తాజాగా బీజేపీ కి సోమయ్య దంపతులు రాజీనామా చేసి పాలకుర్తిలో జరిగిన కాంగ్రెస్ సభలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన సోమయ్య దంపతులను కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డిలు కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పెదగాని సోమయ్య మాట్లాడుతూ తనకు రాజకీయంగా జన్మనిచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. 1995లో కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ గా ఎన్నికైనట్లు తెలిపారు. 2006 లో తన సతీమణి పెదగాని కళావతిని సర్పంచ్ గా గెలిపించుకోవడం జరిగిందన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో పేద ప్రజలకు సేవలు చేసేందుకు వచ్చిన ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డి లకు అండగా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. సేవలు చేసేవారు పాలకుర్తి కి రావడం అదృష్టంగా ఉందన్నారు. గత 30 ఏళ్లుగా ఎలాంటి స్వార్థం లేకుండా సేవలు చేస్తున్నారన్నారు. పాలకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మైనార్టీ సెల్

**మండల అధ్యక్షుడు షేక్ ఫజివుల్లా**

**నూతనకల్ విశాల భారతి:** బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ ఫజివుల్లా కాంగ్రెస్ పార్టీ లో శనివారం చేరడం చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం షేక్ ఫజివుల్లా మాట్లాడుతూ బీఆర్ఎస్ మండల స్థాయి నాయకులు కొంతకాలం నుండి తమకు, తమ మైనార్టీ వర్గీయులకు సముచిత స్థానం కల్పించకపోవడంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును గమనించి ఎలాంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని తెలిపారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అనునిత్యం కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి యాదవ సంఘం అధ్యక్షుడు బొల్క గంగయ్య యాదవ్. మాచనపల్లి గ్రామానికి చెందిన యాదవ సంఘం అధ్యక్షుడు బొల్క గంగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితో పాటుమాచనపల్లి, లింగంపల్లినూతనకల్ గ్రామాలకి చెందిన బిఆర్ఎస్ నాయకులు మెరిగాల రమేష్, బొర లింగయ్య, వేల్పుల యర్రయ్య, బొయిన రమేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు ఉప్పుల పాపయ్య ,జట్టంగి గణేష్ మేడేపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్లోకి వలసల పర్వం

**నడిగూడెం విశాలభారతి:** బీఆర్ఎస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతోందనిబిఆర్ఎస్ పార్టీ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం కోదాడలోని పార్టీ కార్యాలయం నందు మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన 20 మంది యువకులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయా మండలాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఆ పార్టీని వీడి బీఆర్ఎస్లోకి చేరుతున్నారన్నారు. ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో నేను చేస్తున్న సేవలకు ఆకర్షితులై నాకు అండగా నిలువాలని బీఆర్ఎస్లో చేరుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి, ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే మల్లన్నకు అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో కోదాడ గడ్డపై గులాబీజెండా ఎగురడం, ఖాయమని వారు తెలిపారు.

# నూతన 'భీమ్ సేన' ప్రెస్ క్లబ్ ఎన్నిక

**మణుగూరు విశాల భారతి :** మణుగూరు మండలంలో నూతన భీమసేన ప్రెస్ క్లబ్ ను శనివారం నాడు ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో లోకంలో జరిగే అన్ని సంఘటనలు నేడు ప్రజాలవకు చేరుకోవడానికి కారణం విలేకరులు. ప్రజలకు నిజ నిజాలు తెలుపాలనే తపన పడేది పత్రిక విలేకరులు. అటువంటి పత్రిక విలేకరులకు, పాత్రికేయ మిత్రులకు అభినందనలు తెలుపుకుంటు, నూతనంగా ఏర్పడ్డ భీమ్ సేన ప్రెస్ క్లబ్ ను తోటి పాత్రికేయ మిత్రులకు తెలియజేయుటకు హర్షం వ్యక్తం చేశారు .కావున ఈ భీమ్ సేన ప్రెస్ క్లబ్ కు అధ్యక్షులుగా పూనెం రమేష్, ఉపాధ్యక్షులు, గనిబోయిన సుధీర్,





కార్యదర్శి దేగల కృష్ణ ప్రసాద్, కోశాధికారి సోయం నాగేంద్ర, సహాయక కార్యదర్శులుగా దేగల సురేష్, కర్నె బాబు, సభ్యులు విజయ భాస్కర్ , విరేష్, రవి, రాజు, రామ కృష్ణ, లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం,
12.11.2023
హైదరాబాద్

vishalabharathi Telugu Daily



# 'ఎక్స్‌ట్రా - ఆర్డినరీ మ్యాన్' నుంచి 'బ్రష్ వేసుకో..' సెకండ్ లిరికల్

టాలెంటెడ్ యాక్టర్ నితిన్, బ్యూటీ డాల్ శ్రీలీల హీరో హీరోయిన్లుగా రూపొందుతోన్న ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైనర్ 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్'. రైటర్ డైరెక్టర్ వక్కంతం వంశీ ఈ సినిమాను తెర కెక్కిస్తున్నారు. సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమా నుంచి సెకండ్ సాంగ్ 'బ్రష్ వేసుకో..' అనే లిరికల్ పాటను మేకర్స్ శుక్రవారం విడుదల చేశారు. దీనికి CMR కాలేజ్ వేదికగా మారింది. పాటను వింటుంటే చాలా హామింగ్‌గా అనిపించింది. ఫుట్ ట్యాపింగ్ మ్యూజిక్‌తో హేరిష్ జైరాజ్ అందించిన ఈ పాటను రామజోగయ్య శాస్త్రి రాశారు. సంజిత్ హెగ్డే పాడారు. కచ్చితంగా చార్ట్ బస్టర్‌లో ఈ పాట సెన్సేషన్ క్రియేట్ చేస్తుందనిపించేలా మ్యూజిక్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి 'డేంజర్ పిల్ల...' సాంగ్ ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే. ఆ పాటను అర్మాన్ మాలిక్ పాడారు. అలాగే రీసెంట్‌గా విడుదలైన టీజర్.. అందులో యూనిక్‌గా ఉన్న నితిన్ క్యారక్టరైజేషన్, మూవీ కాన్సెప్ట్ అందరినీ మెప్పించింది. నితిన్ ఈ చిత్రంలో జూనియర్ ఆర్టిస్ట్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 8న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు నితిన్ కనిపించని సరికొత్త అవతార్‌ను ఈ చిత్రంలో చూడబోతున్నారని, మూవీ ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైనర్ మెప్పిస్తుందని రైటర్, డైరెక్టర్ వక్కంతం వంశీ తెలియజేశారు.



# రెడ్ డ్రెస్‌లో రకుల్

సోషల్ మీడియా వచ్చాక హీరోయిన్స్ ఫోటో షూట్స్ కూడా చాలా ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. ఒకప్పుడు ఫోటో షూట్స్ అనేవి ఏదో ఒక మేగజైన్ తీస్తేనే చేసేవారు. కానీ ఇన్ స్టాగ్రాం వచ్చాక తమకంటూ ఒక స్పెషల్ ఫోటో గ్రాఫర్ ని హైర్ చేసుకుని వారితో రెగ్యులర్ గా ఫోటో షూట్స్ చేయిస్తున్నారు. ఎవరికి వారు ఎక్కడ తగ్గకుండా ఈ ఫోటో షూట్స్ ఉంటున్నాయి. ఫాలోవర్స్ ని ఎంటర్టైన్ చేసేందుకు ప్రతి హీరోయిన్ ఇప్పుడు ఫోటో షూట్స్ తో రెచ్చిపోతుంది. పండగ ముందు ఆ ఫోజులేంటి పూజా? వీరిలో తనకంటూ ప్రత్యేకత తెచ్చుకునే ప్రయత్నం చేస్తుంది రకుల్ ప్రీత్ సింగ్. సినిమాల పరిస్థితి ఎలా ఉన్నా రకుల్ ప్రీత్ సింగ్ తన ఫాలోవర్స్ ని అలరించేందుకు రెగ్యులర్ ఫోటో షూట్స్ చేస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు రెడ్ కలర్ డ్రెస్ లో ఫోటో షూట్ చేసింది. బార్బీ డాల్ లా కనిపించేస్తున్న రకుల్ ఈ ఫోటో షూట్ షూట్ లో తన పరువాలతో ఆడియన్స్ ని తన వల్లో వేసుకునే ప్రయత్నం చేస్తుంది. స్టైల్ కి కేరాఫ్ అడ్రస్ లా రకుల్ తన ట్రెండీ లుక్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. లేటెస్ట్ గా వచ్చిన రెడ్ కలర్ డ్రెస్ లో స్లీవ్ లెస్ అందాలతో రచ్చ చేస్తుంది అమ్మడు. తన గ్లామర్ ఫోటోలతో ఫాలోవర్స్ కి నిద్రలేకుండా చేయాలని గట్టిగా ఫిక్స్ అయినట్టు ఉంది అమ్మడు. అందుకే తన ఫోటో షూట్స్ తో వారి హృదయాలను గాయం చేస్తుంది. ఇక రకుల్ సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం హిందీలో అయలాన్ తమిళంలో ఇండియన్ 2 సినిమాల్లో నటిస్తుంది. కొండపొలం తర్వాత తెలుగులో పెద్దగా అవకాశాలు రాబట్టుకోలేని రకుల్ ఇక్కడ కెరీర్ దాదాపు ముగిసినట్టే అని ఫీల్ అవుతుంది. అయితే రకుల్ ఫ్యాన్స్ మాత్రం మళ్లీ అమ్మడిని వరుసగా తెలుగు సినిమాల్లో చూడాలని కోరుతున్నారు.

# వయ్యారి భామ జాన్వీ

జాన్వీకపూర్ ఫ్యాషన్ ఎంపికల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆల్ట్రామోడ్రన్ డిజైన్స్ అయినా ...ట్రెడీషనల్ దుస్తుల్లోనైనా అమ్మడు సెగలు పుట్టిస్తుంది. అందులోనూ చీరందంలో కొలువు దీరిందంటే? ఆ బ్యూటీని మాటల్లో వర్ణించడం సాధ్యం కానిది. తాజాగా అమ్మడు వంగపువ్వు రంగు చీరలో తళుకులీనింది. చీర.. రవికలో జాన్వీ అందాల విందు పీక్స్ లో ఉంది. వంగపువ్వు రంగు చీర..రవికలో వయ్యారి భామ ఒదిగిపోయింది. 360 డిగ్రీస్ లో అమ్మడు అందాల ఆవిష్కరణ చూస్తే చీరలోనే ఇంత సాధ్యమా? అనిపిస్తుంది. లాంగ్ షాట్స్..క్లోజప్ షాట్స్ లో జాన్వీ ఎంపిక చేసుకున్న భంగిమలు మతి చెడేలా చేస్తున్నాయి. వీపు అందం నుంచి నడుము అందాల వరకూ జాన్వీ ట్రీట్ మామూలుగా లేదు. సొగసరి ముస్తాబైన విధానం..మ్యాకప్ ప్రతీది జాన్వీని మరింత అందంగా ప్రాజెక్ట్ చేస్తున్నాయి. ఇక అమ్మడు వీపునిండుగా పుట్టుమచ్చలు అంతే హైలైట్ అవుతున్నాయి ఇక్కడిలా.. భుజం దగ్గర నుంచి చేయి...వెన్నుముఖ భాగం వరకూ పుట్టుమచ్చలు దర్శనమిస్తున్నాయి. ఈ ఫోటోకి ఓ ప్రత్యేకత ఉంది. ఇలా ముస్తాబవ్వడం వెనుక ఏడిజైనర్ గానీ..స్టైలిష్ గానీ లేరు. జాన్వీ స్వయంగా సారీని ఎంపిక చేసుకుని..మ్యాకప్ వేసుకుంది. ఇలా అందంగా ముస్తాబవ్వడం వ్యక్తిగతంగా తనకెంతో నచ్చింది అంటోంది. రెగ్యులర్ లైఫ్ స్టైల్ కి భిన్నంగా అమ్మడు ఇలా ట్రై చేసి సక్సెస్ అయింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. జాన్వీ అందానికి అభిమానులంతా ఫిదా అవుతున్నారు. ఇక అమ్మడి కెరీర్ సంగతి చెప్పాల్సిన పనిలేదు. బాలీవుడ్..టాలీవుడ్ ని పరుగులు పెట్టిస్తుంది. 'దేవర' తర్వాత టాలీవుడ్ లో మరింత బిజీ అవుతుంది. ఆ సినిమా రిలీజ్ కి ముందు కొత్త అవకాశాలు వరుసలో ఉన్నాయి. మహేష్ ..రామ్ చరణ్...బన్నీ కి జోడీగా జాన్వీ పర్ఫెక్ట్ అంటూ అభిమానులు పోస్ట్ లు చేస్తున్నారు.



# 'జోరుగా హుషారుగా' నుంచి రఫ్ఫా.. రఫ్ఫా.. రఫ్ఫాడిస్తే సాంగ్



బేబి చిత్రంతో కథానాయకుడిగా ప్రేక్షకుల హృదయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న విరాజ్ అశ్విన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'జోరుగా హుషారుగా' పూజిత పొన్నాడ కథానాయిక. అను ప్రసాద్ దర్శకుడు. శిఖర అండ్ అక్షర ఆర్ట్స్ ఎల్ఎల్‌పీ పతాకంపై నిరీష్ తిరువిధుల నిర్మిస్తున్నారు. యూత్‌ఫుల్ ఫ్యామిలీఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం నుంచి తాజాగా రఫ్ఫా.. రఫ్ఫా.. రఫ్ఫాడిస్తే అనే పల్లవితో కొనసాగే ఎనర్జిటిక్ అండ్ ఎమోషనల్ సాంగ్‌ను ప్రముఖ కథానాయకుడు నేచురల్ స్టార్ నాని విడుదల చేశారు. రామజోగయ్య శాస్త్రి రచించిన ఈ పాటకు నకష్ అజీజ్ ఆలపించగా, సంగీత దర్శకుడు ప్రణీత్ బాణీలను అందించారు. ప్రముఖ కొరియోగ్రాఫర్ యష్ మాస్టర్ నత్య దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా హీరో నాని మాట్లాడుతూ ఇప్పుడే సాంగ్, టీజర్ చూపించారు. సినిమాలో మంచి ఫన్ వైబ్ వుంది. ప్రస్తుతం సిట్యుయేషన్‌కు ఈ టైమ్‌లో అందరికి ఇలాంటి మంచి ఎంటర్‌టైన్‌మెంట్ సినిమా అవసరం. లవ్‌స్టోరీస్, ఎంటర్‌టైన్ మెంట్ సినిమాలు చేసే దర్శకుల మీద నాకు మంచి గౌరవం వుంది. ఈ సాంగ్‌ను నేను విడుదల చేయడం హ్యాపీగా వుంది. సాంగ్ చాలా ప్రామిసింగ్‌గా వుంది. నేను నటించిన భలే భలే మగాడివోయ్ లోని వై అనే సాంగ్‌లో వున్న వైబ్ ఈ సాంగ్‌లో కనిపించింది. విరాజ్ అశ్విన్‌లో మంచి ఎనర్జీ వుంది. అందరికి ఈ చిత్రం బ్లాక్ బస్టర్ సక్సెస్ ను అందించాలని కోరుకుంటున్నాను అన్నారు. హీరో విరాజ్ అశ్విన్ మాట్లాడుతూ నాని చేతుల మీదుగా ఇంత మంచి ఎనర్జీటిక్ ఎమోషనల్ సాంగ్ విడుదల కావడం ఆనందంగా వుంది. అన్నారు. హీరోయిన్ పూజిత పొన్నాడ మాట్లాడుతూ నాని గారి చేతుల మీదుగా ఈ సాంగ్ విడుదల కావడం సంతోషంగా వుంది. అన్నారు. దర్శకుడు అనుప్రసాద్ మాట్లాడుతూ యూత్‌ఫుల్ అంశాలతో పాటు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు కావాల్సిన అన్ని అంశాలు ఈ చిత్రంలో వున్నాయి. ఈ సాంగ్‌లో విరాజ్ అశ్విన్ మాస్ స్టెప్స్ చూడబోతున్నారు. ఇలాంటి మంచి సినిమాలకు తన సపోర్ట్ ఎప్పుడూ వుంటుందని, ఈ సాంగ్‌లో మంచి ఎమోషన్ వుంటుందని, తప్పకుండా చిత్రం అన్ని వర్గాలను అలరిస్తుందనే నమ్మకం వుందని ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ తెలిపారు. ఈ చిత్రం యూత్ తో పాటు అన్ని వర్గాలను అలరించే అంశాలున్నాయని ప్రొడక్షన్ కంట్రోలర్ తేజ తిరువిధుల తెలిపారు.

# మా వూరి పొలిమేర 2 విజయం సాధించడం గొప్పవిషయం

హీరో శ్రీ విష్ణు



మాఊరి పొలిమేర' చిత్రానికి సీక్వెల్‌గా రూపొందిన చిత్రం "మా ఊరి పొలిమేర 2" డా.అనిల్ విశ్వనాథ్. దర్శకుడు. సత్యం రాజేష్, కామాక్షి భాస్కర్ల ముఖ్యతారలుగా నటించిన ఈ చిత్రం ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. గౌరికృష్ణ నిర్మించిన ఈ చిత్రాన్ని ప్రముఖ పంపిణీదారుడు వంశీ నందిపాటి ప్రపంచవ్యాప్తంగా విడుదల చేశారు. విడుదలైన రోజు నుంచి ప్రేక్షకాదరణతో బ్లాక్‌బస్టర్ విజయం దిశగా చిత్రం కొనసాగుతుంది. ఈ చిత్రం రెండో వారంలోకి ప్రవేశించిన సందర్భంగా ఈ సందర్భంగా చిత్ర యూనిట్ శుక్రవారం గ్రాండ్ బ్లాక్‌బస్టర్ మీట్‌ను ఏర్పాటు చేసింది. ఈ గ్రాండ్ సక్సెస్ మీట్ కు అతిథిగా విచ్చేసిన సాయి రాజేష్ మాట్లాడుతూ నాకు హారర్, థ్రిల్లర్, క్రైమ్ జానర్‌లంటే వాటి వసూళ్ల పరిధి తక్కువగా వుంటుందనే అంచనా వుండేది. వంశీ నందిపాటి ఈ సినిమా హక్కులు తీసుకున్నప్పుడు ఎందుకు తీసుకున్నాడు నీకు పిచ్చి పట్టిందా? అన్నాను. కానీ వంశీ మాత్రం తన కాన్ఫిడెన్స్‌తో సినిమాను విడుదల చేశాడు. కానీ ఈ సినిమా ఫలితం చూసిన తరువాత నా అంచనాలు తప్పు అని తెలుసుకున్నాను. ఈ సినిమా నాకు జడ్జిమెంట్ విషయంలో కనువిప్పు కలిగింది అన్నారు. హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ ఈ సినిమాలో యాక్ట్ చేసిన అందరూ నాకు ఎప్పట్నుంచో తెలుసు. సత్యం రాజేష్‌నేను హీరో అవుతానని నమ్మిన వ్యక్తి. పోలిమేర 2 అనేది చాలా పెద్ద సినిమా. తప్పకుండా ఈ సినిమా అందరూ చూడాల్సిన సినిమా. నిర్మాత గౌరి క్రిష్ణ మాట్లాడుతూ ఈ సినిమా విజయానికి కారణం దర్శకుడు అనిల్ విశ్వనాథ్ ప్రతిభ. కొంతకాలం నుండి నాకు సరైన సక్సెస్ రాలేదు. పొలిమేర 1 చూసి దర్శకుడు అనిల్‌ను కలిసి ఈ సినిమాను నిర్మించాను. నాకు సరైన సమయంలో మంచి విజయం వరించింది. ఈ సినిమా ఈ రోజు ఇంత విజయం వరించడానికి కారకుల్లో వంశీ నందిపాటి ఒకరు. ఈ సినిమా విజయం సమిష్టికషిలా భావిస్తున్నాను. అన్నారు.

# మ్యాస్ట్రో ఇళయరాజా బయోపిక్ లో టాలెంటెడ్ యాక్టర్ ధనుష్

వైవిధ్యమైన పాత్రలు, సినిమాలతో ఇటు దక్షిణాది ప్రేక్షకులనే కాదు, ఉత్తరాది ప్రేక్షకులకు సైతం సుపరిచితులయ్యారు టాలెంటెడ్ యాక్టర్ ధనుష్. ఈ వెర్సటైల్ స్టార్ మరో సెన్సేషనల్ ప్రాజెక్ట్‌కి శ్రీకారం చుట్టారు. ఆ మూవీ ఏదో కాదు.. మ్యాస్ట్రో ఇళయ రాజా బయోపిక్. ఇండియన్ సినీ ఇండస్ట్రీలో సంగీత జ్ఞానిగా తనదైన ముద్ర వేసిన ఈయనపై సినిమా రానుండటం అనేది సంగీతాభిమానులతో పాటు ఇళయరాజా అభిమానులను, సినీ ప్రేక్షకులను ఆనందోత్సాహాల్లో ముంచెత్తింది. ఈ చిత్రాన్ని కనెక్ట్ మీడియా, మెర్క్యూరీ గ్రూప్ సంస్థలు కలిసి రూపొందించనున్నాయి. ఈ నిర్మాణ సంస్థల కలయికలో తొలి చిత్రంగా రూపొందనున్న ఈ బయోపిక్ షూటింగ్ అక్టోబర్ 2024లో ప్రారంభమై 2025 మధ్యలో విడుదల కానుంది.



రాబోయే మూడు సంవత్సరాలలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా అనేక మెగా-బడ్జెట్ చిత్రాలను కనెక్ట్ మీడియా, మెర్క్యూరీ గ్రూప్ కలిసి సంయుక్తంగా నిర్మించబోతున్నాయి. సౌత్ సినీ ఇండస్ట్రీని దృష్టిలో ఉంచుకుని కనెక్ట్ మీడియా సహకారంతో మెర్క్యురీ మూవీస్ అనే ప్రత్యేక యూనిట్‌ను మెర్క్యురీ గ్రూప్ ఇండియా ఆవిష్కరించింది. ఇకపై సరికొత్త సినిమాలను, కంటెంట్‌ను అందించేందుకు సిద్ధమైంది. దక్షిణాదిలోని సినిమా, ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీకి క్లాస్ గ్లోబల్ ప్రాక్టీస్‌లు , స్ట్రక్చర్డ్ స్టూడియో ప్రొడక్షన్‌లో అత్యుత్తమంగా తీసుకురావడంలో కొత్త శకానికి నాంది పలికినట్టు అవుతుంది. వీరి కలయిక రాబోయే దశాబ్దంలో గణనీయమైన వ్యాపార వృద్ధిని అందిస్తుంది. దీనిని ఇలంపరితి గజేంద్రన్ ముందుండి నడిపించనున్నారు. దక్షిణాది చిత్ర పరిశ్రమ సంవత్సరానికి 900 కంటే ఎక్కువ సినిమాలను విడుదల చేస్తుంది. భారతీయ చిత్ర పరిశ్రమలో సౌత్ ఇండస్ట్రీ వాటా ఎక్కువ. కంటెంట్ సృష్టి పరంగా అగ్రగామిగా ఉంది. ఈ నేపథ్యంలో కనెక్ట్ మీడియా నుంచి వరుణ్ మాథుర్ మాట్లాడుతూ, "మెర్క్యురి అనేది ప్రపంచ వినోద ప్రదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన పేర్లలో ఒకటి. మెగా-బడ్జెట్ చిత్రాలను నిర్మించడానికి వారితో చేతులు కలపడం పట్ల మేము సంతోషిస్తున్నాం. ప్రస్తుతం భారతీయ వినోద పరిశ్రమ చాలా కీలక పరిణామ దశలో ఉంది. రాబోయే రెండు దశాబ్దాలు ఇది మరింత అభివృద్ధి చెందుతుంది. ఒక జాతీయ స్టూడియోగా మెర్క్యురీతో మా భాగస్వామ్యం గొప్పగా ఉంటుంది. భారతదేశం, ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల కొద్దీ అభిమానులకు నచ్చే సినిమాలను అందించడంలో మా వంతు ప్రయత్నం చేస్తాం" అన్నారు. మెర్క్యూరీ గ్రూప్ సీఈవో, ఎండీ శ్రీరామ్ భక్తిశరణ్ మాట్లాడుతూ.. "ప్రస్తుతం ప్రాంతీయ కథలకు ఎక్కువగా డిమాండ్ ఉంది. ప్రాంతీయ కథలతో సినిమాలు తీస్తే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోంది. మాకు ఇంటర్నేషనల్ వైడ్‌గా వ్యాపారం చేసిన అనుభవం ఉంది. ఇక ముందు లోకల్, ప్రాంతీయ కథలను అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కిస్తాం. కనెక్ట్ మీడియాతో ఏర్పాటు చేసిన ఈ వెంచర్ మీద మాకు ఎంతో నమ్మకం ఉంది. కనెక్ట్ మీడియా మాకు విశ్వసనీయ భాగస్వామి మాత్రమే కాకుండా వినోద పరిశ్రమపై స్పష్టమైన, బలమైన అవగాహన కలిగి ఉంది. పరిశ్రమలోని ఇతర విభాగాల వారితోనూ వివిధ వాటాదారులతో మంచి సంబంధాలు కూడా ఉన్నాయి"అని అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.